


ఓటేయండి.. గెలిపించండి : ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జ్యోతుల నెహ్రూను పరిచయం చేస్తున్న చంద్రబాబు


రాజానగరం అభ్యర్థిగా బత్తుల నామినేషన్

రాజమండ్రి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న గిడుగు రుద్రరాజు

జోరుగా నామినేషన్లు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నామినేషన్ల పర్వం జోరందుకుంది. నాల్గవ రోజు సోమవారం మొత్తం 24 నామినేషన్లు దాఖలయ్యాయి. లోక్‌సభకు 4, అసెంబ్లీలకు 20 దాఖలయ్యాయి. ఈ నెల 18 నుంచి నామినేషన్ల ఘట్టం ప్రారంభం కాగా సోమవారం వరకూ లోక్‌సభకు 5 నామినేషన్లు, అసెంబ్లీ స్థానాలకు 48 దాఖలయ్యాయి. ఇప్పటి వరకూ జిల్లాలో 54 నామినేషన్లు దాఖలైనట్టు జిల్లా ఎన్నికల అధికారి డా. కె.మాధవీలత తెలిపారు.జిల్లాలో సోమవారం నామినేషన్లు జోరందుకున్నాయి. ముందు నామినేషన్లు దాఖలు చేసిన వారు మరో సెట్ కూడా దాఖలు చేయడం గమనార్హం.అభ్యర్థుల సతీమణులు నామినేషన్లు దాఖలు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మరో సెట్ నామినేషన్లు దాఖలుచేయగా, ఆయన సతీమణి గోరంట్ల ఝాన్సీలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. రాజానగరం నుంచి జనసేన కూటమి అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, స్వతంత్ర అభ్యర్థిగా కట్టా కృష్ణ నామినేషన్లు దాఖలు చేశారు.లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా పీసీసీ మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, వైసీపీ అభ్యర్థిగా డా.గూడూరి శ్రీనివాసరావు, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ అభ్యర్థిగా మేడా శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. అనపర్తి నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ములగపాటి శివరామకృష్ణంరాజు, ఆయన సతీమణి దుర్గాదేవిక నామినేషన్లు దాఖలు చేశారు. అఖిల భారతీయ జన సంఘం పార్టీ తరపున కావూరు శివనందరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. రాజమహేంద్రవరం అర్బన్ నుంచి టీడీపీ తరపున ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, వైసీపీ తరపున మార్గాని భరత్‌రామ్, మార్గాని నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బోడా లక్ష్మీ వెంకట ప్రసన్న నామినేషన్లు దాఖలు చేశారు. రాజమండ్రి రూరల్ నుంచి జై భారత్ పార్టీ అభ్యర్థిగా మన్నం రఘురాం, స్వతంత్ర అభ్యర్థిగా చింతలపల్లి పవన్‌కుమార్, కాంగ్రెస్ తరపున బి. మురళీధర్ నామినేషన్లు దాఖలు చేశారు. కొవ్వూరు ఎస్సీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ముప్పిడి వేంకటేశ్వరరావు, ముప్పిడి సుజాత, స్వతంత్ర అభ్యర్థులుగా తాతపూడి సుజయ్, ప్రవీణ్‌కుమార్, మొల్లా కమల అలియాస్ ఆరుగొలను కమల నామినేషన్లు దాఖలు చేశారు. నిడదవోలు నియోజకవర్గం నుంచి జనసేన తరపున కందుల లక్ష్మీ దుర్గేష్‌ప్రసాద్ మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. గోపాలపురం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కట్టా శ్రీలక్ష్మి నామినేషన్ వేశారు.ఇప్పటి వరకూ రాజమహేంద్రవరం పార్లమెంట్‌కు 5, అనపర్తికి 4, రాజానగరం 6, రాజమండ్రి సిటీ 7, రూరల్ 8, కొవ్వూరు 11, నిడదవోలు 8, గోపాలపురం 4 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 25వ తేదీ వరకూ నామినేషన్ల దాఖలు చేయడానికి గడువు ఉంది. ప్రధాన పార్టీల అభ్యర్థులంతా ఒకరు తప్ప అందరూ దాఖలు చేసినట్టే. అనపర్తి నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేయవలసి ఉంది.


గెలిచి..రండి : చంద్రబాబు నుంచి బి.ఫారాలు అందుకున్న నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ


మా గురించి ఆలోచించేది నీవే : చంద్రబాబు రూ.6 వేల పెన్షన్ హామీకి ఫ్లెక్సీలతో దివ్యాంగుల కృతజ్ఞత


యువోత్సాహం : మా భవిష్యత్ నీవే.. మా ఓటు నీకే బాబూ..

మాకు ఈ జెండానే కావాలి : టీడీపీ జెండాతో యువత


పేట..పోటెత్తింది : జగ్గంపేటలో ఎండలోనూ చంద్రబాబు సభకు కిక్కిరిసిన జనం

జనచంద్రం

జగ్గంపేట ప్రజాగళం సభకు పోటెత్తిన జనం

- మండుటెండలోనూ భారీగా జనం
- జనంలో మార్పు వచ్చిందన్న బాబు
- జగ్గంపేట అభివృద్ధికి హామీ
- ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపు
- రాష్ట్రాన్ని కాపాడుకోవాలని హితవు

కాకినాడ (ఆంధ్రజ్యోతి)/ జగ్గంపేట/ జగ్గంపేట రూరల్, ఏప్రిల్ 22 : జగ్గంపేట.. జనసంద్రమైంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనకు జనం పోటెత్తారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా తరలి వచ్చారు. ప్రజాగళం బహిరంగసభకు వచ్చిన చంద్రబాబుకు నీరాజనం పలికారు. భారీఎత్తున హాజరైన ప్రజలను చూసి చంద్రబాబు సైతం ఉబ్బితబ్బిబ్బయ్యారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు సోమవారం కాకినాడ జిల్లా జగ్గంపేటలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. జగ్గంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, పారి శ్రామికంగా ముందుకు తీసుకెళతామని హామీ ఇచ్చారు. పీపీపీ విధానంలో ప్రభుత్వాసుపత్రుల్లో మరింత మెరుగైన సేవలందిస్తామని చెప్పారు. జగ్గంపేటలో ఓ యువతి తనకు కానుకగా ఇచ్చిన పెన్నును సభలో చంద్రబాబు చూపించారు. సీఎం అయిన వెంటనే ఆ పెన్నుతో డీఎస్సీపై తొలి సంతకం చేయాలని కోరిందని, కచ్చితంగా డీఎస్సీపైనే తొలి సంతకం అని ప్రకటించారు. సభా వేదిక ఎదురుగా ఉన్న ఓ ఐస్‌పార్లర్‌ను ప్రజలకు చూపించిన చంద్రబాబు అందులో కూడా ఐస్‌క్రీం కొంటే డిజిటల్ పేమెంట్లు ఉంటాయని, కానీ జగన్ జే బ్రాండ్ మద్యం కొనుగోలుకు మాత్రం ఇదేదీ లేదని మండిపడ్డారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూ, పార్లమెంట్ అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జ్యోతుల నెహ్రూ పోరాట యోధుడని చంద్రబాబు ఈ సందర్భంగా కొనియాడారు. ఆనాడు పుష్కర వంటి పథకాలను పోరాడి తెచ్చుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో రాక్షస పరిపాలన అంతం కావాలంటే జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించాలని, ఈరోజు మద్యం, మత్తుపదార్థాలు, గంజాయితో యువత బతుకులను నాశనం చేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న పనులు, చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎన్నికలు పార్టీ నేతలు, కార్యకర్తలకు పరీక్షా సమయమని అన్నారు. అందుకే కష్టపడి ప్రతి ఒక్కరు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం భయంకర నేరస్థుల చేతుల్లోకి వెళ్లిపోయిందని.. ఇదే కొనసాగితే భవిష్యత్తులో జగ్గంపేటలో తలలు నరికే, నరుక్కునే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. జగ్గంపేట టీడీపీ కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రానికే కాదు దేశానికే దశ, దిశ అయినటువంటి వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి ప్రజోపకరమైన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఉన్నత విద్యా సౌకర్యాలు కల్పించాలని, వైద్యం ప్రతీ సామాన్యుడికి ఉచితంగా అందించాలని, సాగునీటి ప్రాజెక్టులన్నీ పునరుద్ధరించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని చంద్రబాబును కోరారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇక గోకవరం రూట్‌లోని కోడూరి రంగారావు స్థలంలో ప్రత్యేక హెలికాప్టర్‌లో దిగిన చంద్రబాబుకు దారిపొడవునా మహిళా శక్తి, యువగళం, దళితగళం, బీసీ గళం, దివ్యాంగులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం టీడీపీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు, జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్,బీజేపీ నేత దాట్ల కృష్ణవర్మ, ఇతర నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్‌రావు, పాంద్రంకి రాంబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, సత్తిన దాశివారెడ్డి, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, కందుల చిట్టిబాబు, పరిమి బాబు, నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంట ఆలస్యమైనా..

జగ్గంపేటలో జరిగిన ప్రజాగళం సభకు ఎండను సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు.మధ్యాహ్నం 2.30 గంటలకే జనం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అయితే చంద్రబాబు మధ్యాహ్నం 3.45 గంటలకు హెలికాప్టర్‌లో జగ్గంపేట హెలిపాడ్‌కు చేరుకున్నారు.చంద్రబాబుకు జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. అక్కడి నుంచి 4 గంటలకు సభాస్థలానికి చేరుకున్నారు. చంద్రబాబును చూడగానే జనం ఉత్సాహంతో సీఎం సీఎం అని నినాదాలు చేశారు. పూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.


నీకు జగన్ దిష్టి పోవాలి : బాబుకు దిష్టి తీస్తున్న మహిళలు


అంతా ఓకేనా : సభ వద్ద ఏర్పాట్లపై చర్చిస్తున్న జ్యోతుల నవీన్


దారులన్నీ బంద్ : జగ్గంపేట ఫ్లైఓవర్ పక్కనా జనం

బాబు రావాలి : చంద్రబాబు ప్లకార్డులతో మహిళలు


మేమంతా టీడీపీ వెంటే : జగ్గంపేట సభలో నినాదాలు చేస్తున్న తెలుగు మహిళలు

టీడీపీ కావాలి : ప్రజాగళం సభా ప్రాంగణంలో చిందేస్తున్న యువతరం

73 పాఠశాలల్లో నూరేశారు!



- పది ఫలితాల్లో బాలికలదే పైచేయి
- 'తూర్పు'న 83శాతం పాస్
- బాలురు 80.. బాలికలు 85శాతం
- గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత
- 73 పాఠశాలల్లో అందరూ పాస్
- 30 వరకూ రీకౌంటింగ్ దరఖాస్తు
- మే 24 నుంచి సప్లిమెంటరీ
- ప్రభుత్వ బడుల్లో తగ్గిన ఉత్తీర్ణత

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో తూర్పుగోదావరి 21వ స్థానంలో నిలిచింది. గతేడాది 70.32 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఈసారి 83.20 శాతం పాసయ్యారు. గత నెల 18 నుంచి 30వ తేదీ వరకూ జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను సోమవారం విడుదల చేశారు. జిల్లాలో 23,367 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా బాలురు 9648 మంది 80.82 శాతం, బాలికలు 9793 మంది 85.68 శాతం కలిపి మొత్తం 19,441 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఫస్ట్‌క్లాస్‌లో 14,684, సెకండ్ క్లాస్‌లో 3101, థర్డ్ క్లాస్‌లో 1656 మంది పాసయ్యారు. ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు 76.96 శాతం, బీసీ వెల్ఫేర్ 95.40 శాతం, ప్రభుత్వ 70.01 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 82.35 శాతం, మునిసిపల్ 73.95 శాతం, ప్రైవేటు 96.31 శాతం,ఏపీ రెసిడెన్షియల్ 100 శాతం, సోషల్ వెల్ఫేర్ 93.21 శాతం, జడ్పీలో 73.40 శాతం విద్యార్థులు పదో తరగతి పాస య్యారు. జిల్లాలోని 73 పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. అన్నిటి కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా నమోదు కావడం గమనార్హం. ఇక రీ-కౌంటింగ్, రీ-వెరిఫి కేషన్లకు సంబంధించి ఇప్పటి వరకూ ఉన్న ప్రక్రి యను తొలగించారని జిల్లా పాఠశాల విద్యాధికారి వాసుదేవరావు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ సిటిజన్ చలాన్ ద్వారా చేసిన చెల్లింపులను ఆమోదించరన్నారు. అభ్యర్థులు రీ-వెరిఫికేషన్, రీ-కౌంటింగ్‌కు ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకూ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రీ-కౌంటింగ్ ఒక సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కి ఒక సబ్జెక్టుకు రూ.వెయ్యి చెల్లించాలన్నారు. పోస్టు/ కొరియర్ ద్వారా వచ్చిన దరఖాస్తులు,డీడీలు /బ్యాంకు చెక్కులు చెల్లవని చెప్పారు.మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకూ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



దయచూడు వెంకన్న..

ఆత్రేయపురం, ఏప్రిల్ 22: నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో వాడపల్లి వెంకన్న దర్శనానికి వస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరుగుతోంది. ఎమ్మెల్యే అభ్యర్థులు వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులు ఇవ్వమని కోరుతున్నారు. నామినేషన్ పత్రాలకు పూజ చేయిస్తున్నారు.

గెలిచేది మాత్రం ఇంటిపేరేనట..!

తాత,మనుమరాలి మధ్య పోటీ



ప్రత్తిపాడు, ఏప్రిల్ 22: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో వరుపుల ఇంటి పేరుతో ఇద్దరు ప్రధాన పార్టీల నుంచి పోటీ పడుతున్నారు. టీడీపీ నుంచి వరుపుల సత్యప్రభ, వైసీపీ నుంచి వరుపుల సుబ్బారావు రంగంలో ఉన్నారు. వీరిద్దరూ సమీప బంధువులు..ప్రస్తుతం రాజకీయ ప్రత్యర్థులు కూడా.. అయితే ఇక్కడ కూటమి అభ్యర్థి గెలిచినా, వైసీపీ అభ్యర్థి గెలిచినా 'వరుపుల' ఇంటి పేరుతో ఉన్నవారే ఎమ్మెల్యే అవుతారు. తాత, మనుమరాళ్ల ఈ పోటీలో ఎవరు గెలిచినా, గెలవకపోయిన ఇంటిపేరు 'వరుపుల' మాత్రం తప్పక గెలుస్తుందన్న మాట..

ఓట్లకు గేలం



ప్రేమ పుట్టుకొచ్చింది..

కాకినాడ జిల్లాలో మత్స్యకారుల సంక్షేమంపై వైసీపీకి కొత్తగా ఎన్నికల ప్రేమ పుట్టుకొచ్చింది. అసలే తీవ్ర ప్రజా వ్యతిరేకతతో ఓటమి బాటలో ఉన్న అధికార పార్టీ మత్స్యకారులను మచ్చిక చేసుకునేందుకు పన్నాగం పన్నుతుండడం విమర్శలకు దారితీస్తోంది. కాకినాడ తీరంలో ఓఎన్జీసీ, జీఎస్పీసీ తదితర కంపెనీల చమురు తవ్వకాలు, గ్యాస్ తరలింపు కారణంగా వేట తగ్గిపోయి నష్టపోతున్న మత్స్యకారులను ఆదుకోవాలని కాకినాడ సిటీ, రూరల్, పిఠాపురం, తుని నియోజకవర్గాల పరిధిలో మత్స్యకారులు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నారు. అయినా ఏనాడు వైసీపీ ఎమ్మెల్యేలు పట్టించుకోలేదు. తీరా ఇప్పుడు ఎన్నికలు రావడంతో మత్స్యకారుల ఓట్లపై వైసీపీ గేలం వేసింది. వారందరికి న్యాయం చేసేలా చొరవ చూపుతున్నట్లు సీఎం జగన్ కాకినాడ సిద్ధం సభలో కొత్త డ్రామాకు తెరలేపారు. అసలు ఇంతవరకు మత్స్యకారుల పరిహారంపై నోరెత్తని వైసీపీ ఎమ్మెల్యేలు ఇప్పుడు కొత్తగా దీనిపై తామే ఆందోళన చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంపై మత్స్యకార సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే కొండబాబును ఉద్దేశించి మత్స్యకారుల జాతిని అవమానించేలా ద్వారంపూడి వ్యాఖ్యలు చేశారు. ఇది తీవ్ర దుమారం రేపింది. ఈ వ్యవహారం తనకు ఎన్నికల్లో తీవ్రనష్టం చేస్తుందన్న భయంతో అప్పటికప్పుడు మత్స్యకారుల పరిహారంపై వైసీపీ పెద్దల ద్వారా ద్వారంపూడి రాజకీయం చేస్తుండడం విశేషం.

- జిల్లాలో మత్స్యకారుల సంక్షేమంపై వైసీపీ ఎన్నికల ప్రేమ
- ఓఎన్జీసీ పరిహారంపై సిద్ధం సభలో సీఎం జగన్ లేని గొప్పలు
- పరిహారం వచ్చేలా చేయడానికి ప్రయత్నిస్తున్నామంటూ అబద్ధాలు
- అధికారంలో ఉన్న అయిదేళ్లలో పరిహారం ఊసెత్తని ఎమ్మెల్యే ద్వారంపూడి
- ఇటీవల మత్స్యకారుల జాతిని అవమానించేలా ద్వారంపూడి వ్యాఖ్యలు
- జిల్లాలో మత్స్యకారుల నిరసనలు, ఆందోళన హోరుతో ఓటమి భయం
- నష్ట నివారణ కోసం ఓఎన్జీసీ పరిహారం ప్రతిపాదన తెరపైకి
- ఇన్నేళ్లు గాలికి వదిలేసి ఎన్నికల ముందు పరిహారం డ్రామాలు

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ఇప్పుడు హడావుడి

కాకినాడ తీర ప్రాంతంలో ఓఎన్జీసీ, రిలయెన్స్, జీఎస్పీసీ తదితర చమురు సంస్థలు గ్యాస్ నిక్షేపాలు వెలికితీస్తున్నాయి. ఇందుకోసం డ్రిల్లింగ్ చేపట్టడం, గ్యాస్ తరలింపు కోసం పైపులైన్లు, సముద్రంలో గొట్టాలు వంటివి నిర్మించారు. దీని వలన సముద్రంలో వేటకు వెళ్తున్న మత్స్యకారుల వలలు తెగిపోవడం, వేట తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీంతో వీరి పోరాటాల ఫలితంగా ఆయా కంపెనీలు ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారులకు నెలకు రూ.11,500 చొప్పున పరిహారం చెల్లిస్తున్నాయి. అయితే ఇదే పరిహారం కాకినాడసిటీ, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని నియోజకవర్గాల పరిధిలో మత్స్యకారులకు మంజూరు చేయించాలని 46 వేలకు పైగా కుటుంబాలు కోరుతున్నాయి. తామంతా అదే ప్రాంతంలో వేటకు వెళ్లి నష్టపోతున్నామని వాదిస్తున్నాయి. కానీ ఈ అయిదేళ్లలో వీరి ఆందోళనను ఏనాడు వైసీపీ ఎమ్మెల్యేలు పట్టించుకోలేదు. ఎన్నికల ముందు మాత్రం ఎమ్మెల్యే ద్వారంపూడి ఎడాపెడా హామీలు ఇచ్చేశారు. పరిహారం వచ్చేలా చేస్తానన్నారు. కానీ గెలిచిన తర్వాత దాని ఊసేమర్చిపోయారు. అయితే దీనిపై కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కొండబాబు పోరాడుతున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని 22 వేల మంది మత్స్యకారులకు చమురు కంపెనీల నుంచి పరిహారం కింద అయిదేళ్లలో రూ.784 కోట్లు వచ్చిందని వాస్తవాలు వివరిస్తున్నారు. కానీ కాకినాడసిటీ పరిధిలోని 35 వేల మంది మత్స్యకారులకు ఓఎన్జీసీ, ఇతర చమురు కంపెనీల నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు రావలసి ఉన్నా రాలేదని, ఆ నిధులు ఏమయ్యాయని ద్వారంపూడిని ఇటీవల ప్రశ్నించారు. దీంతో కొండబాబును ఉద్దేశించి మత్స్యకార జాతిని అవమానించేలా ఇటీవల ద్వారంపూడి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ద్వారంపూడి వ్యాఖ్యలపై తీవ్ర సెగ రేగింది. దీంతో ఎన్నికల్లో తనకు ఓట్లు పోయినట్లేనని ద్వారంపూడి ఆందోళన చెందారు. మత్స్యకారుల ఓట్లు పూర్తిగా రాకుండా పోతాయనే భయంతో కొత్త ఎన్నికల వ్యూహానికి పదునుపెట్టారు. అయిదేళ్ల నుంచీ పట్టించుకోని మత్స్యకారులకు పరిహారం అంశాన్ని కొత్తగా తెరపైకి తెచ్చారు. వారందరికీ పరిహారం ఇప్పించేందుకు పోరాటం మొదలుపెట్టినట్లు కొత్తగా కలరింగ్ ఇచ్చారు.



దివ్యాంగులకు పవన్ పలకరింపు

గొల్లప్రోలు, ఏప్రిల్ 22: 'అయిదేళ్ల వైసీపీ పాలనలో మా గురించి ఎవ్వరు పట్టించుకోలేదు. మా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది' అని దివ్యాంగులు మొగలి కనకలక్ష్మి, ఉలవకాయల శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. గొల్లప్రోలు పట్టణ శివారులోని హెలిప్యాడ్ వద్ద సోమవారం సాయంత్రం జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వస్తున్నారనే విషయం తెలుసుకున్న వారు అక్కడకు ట్రైసైకిల్‌పై వచ్చారు. వారిని గమనించిన పవన్‌కల్యాణ్ దివ్యాంగుల వద్దకు చేరుకుని వారితో మాట్లాడారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వికలాంగుల ఉద్యోగాల ఖాళీలకు సంబంధించి బ్యాక్‌ల్యాగ్ పోస్టులను భర్తీ చేయలేదని, సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని వారు తెలిపారు. దీనిపై పవన్ స్పందిస్తూ వికలాంగులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి భరోసా కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇప్పుడే గుర్తొచ్చారా..?



కాకినాడ తీర ప్రాంతంలో ఓఎన్జీసీ, రిలయెన్స్, జీఎస్పీసీ తదితర చమురు సంస్థలు గ్యాస్ నిక్షేపాలు వెలికితీస్తున్నాయి. ఇందుకోసం డ్రిల్లింగ్ చేపట్టడం, గ్యాస్ తరలింపు కోసం పైపులైన్లు, సముద్రంలో గొట్టాలు వంటివి నిర్మించారు. దీని వలన సముద్రంలో వేటకు వెళ్తున్న మత్స్యకారుల వలలు తెగిపోవడం, వేట తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీంతో వీరి పోరాటాల ఫలితంగా ఆయా కంపెనీలు ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారులకు నెలకు రూ.11,500 చొప్పున పరిహారం చెల్లిస్తున్నాయి. అయితే ఇదే పరిహారం కాకినాడసిటీ, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని నియోజకవర్గాల పరిధిలో మత్స్యకారులకు మంజూరు చేయించాలని 46 వేలకు పైగా కుటుంబాలు కోరుతున్నాయి. తామంతా అదే ప్రాంతంలో వేటకు వెళ్లి నష్టపోతున్నామని వాదిస్తున్నాయి. కానీ ఈ అయిదేళ్లలో వీరి ఆందోళనను ఏనాడు వైసీపీ ఎమ్మెల్యేలు పట్టించుకోలేదు. ఎన్నికల



ముందు మాత్రం ఎమ్మెల్యే ద్వారంపూడి ఎడాపెడా హామీలు ఇచ్చేశారు. పరిహారం వచ్చేలా చేస్తానన్నారు. కానీ గెలిచిన తర్వాత దాని ఊసేమర్చిపోయారు. అయితే దీనిపై కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కొండబాబు పోరాడుతున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని 22 వేల మంది మత్స్యకారులకు చమురు కంపెనీల నుంచి పరిహారం కింద అయిదేళ్లలో రూ.784 కోట్లు వచ్చిందని వాస్తవాలు వివరిస్తున్నారు. కానీ కాకినాడసిటీ పరిధిలోని 35 వేల మంది మత్స్యకారులకు ఓఎన్జీసీ, ఇతర చమురు కంపెనీల నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు రావలసి ఉన్నా రాలేదని, ఆ నిధులు ఏమయ్యాయని ద్వారంపూడిని ఇటీవల ప్రశ్నించారు. దీంతో కొండబాబును ఉద్దేశించి మత్స్యకార జాతిని అవమానించేలా ఇటీవల ద్వారంపూడి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ద్వారంపూడి వ్యాఖ్యలపై తీవ్ర సెగ రేగింది. దీంతో ఎన్నికల్లో తనకు ఓట్లు పోయినట్లేనని ద్వారంపూడి ఆందోళన చెందారు. మత్స్యకారుల ఓట్లు పూర్తిగా రాకుండా పోతాయనే భయంతో కొత్త ఎన్నికల వ్యూహానికి పదునుపెట్టారు. అయిదేళ్ల నుంచీ పట్టించుకోని మత్స్యకారులకు పరిహారం అంశాన్ని కొత్తగా తెరపైకి తెచ్చారు. వారందరికీ పరిహారం ఇప్పించేందుకు పోరాటం మొదలుపెట్టినట్లు కొత్తగా కలరింగ్ ఇచ్చారు.



పురందేశ్వరికి కేక్ తినిపిస్తున్న ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు


పురందేశ్వరి జన్మదిన వేడుక

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 22 : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంట్ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుక సోమవారం రాజమహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. వేకువజామునే వేద పండితులు పురందేశ్వరికి ఆశీర్వచనాలు అందజేశారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

విభిన్న తీర్పులు
పిఠాపురం విలక్షణం



విలక్షణమైన విభిన్న తీర్పులు ఇస్తూ రాష్ట్రంలో ఎల్లప్పుడు పిఠాపురం నియోజకవర్గం తన ప్రత్యేకతను చాటుకుంటుంది. సెంటిమెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే ఓటర్లు, తమను పట్టించుకోని నేతల పట్ల అదే రీతిలో తమ ఓటు ద్వారా షాక్‌లు ఇస్తూ ఉంటారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన అనేక పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు ఈ ప్రాంతం. ఎందరో కళాకారులు, సాహితీవేత్తలకు జన్మనిచ్చిన ప్రాంతంగా ప్రసిద్ధిగాంచిన పిఠాపురం మెట్ట, మైదాన, సముద్రతీర ప్రాంతాల మేళవింపుగా ఉంది



ఆర్‌వీ జగ్గారావు
వాడ్రేవు గోపాలకృష్ణ
పేకేటి తమ్మిరాజు
రావు భావన్నరావు
యాళ్ల సూర్య నారాయణ
కొప్పన మోహనరావు
వెన్నా నాగేశ్వరరావు



సంగిశెట్టి వీరభద్రరావు
పెండెం దొరబాబు
వంగా గీతావిశ్వనాథ్
ఎస్వీఎస్ఎన్ వర్మ

1952లో ఆవిర్భావం

1952లో పిఠాపురం నియోజకవర్గం ఏర్పాటయింది. 2009లో నియోజకవర్గ పునర్విభజన అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుతం పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలతో పాటు పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లోని గ్రామాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ నియోజకవర్గంలో ఒక ఉప ఎన్నికతో సహా 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇక్కడ అయిదుసార్లు కాంగ్రెస్ పార్టీ, మూడు సార్లు తెలుగుదేశం పార్టీ, రెండుసార్లు ప్రజా పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా, బీజేపీ, ప్రజారాజ్యం, సీపీఐ, వైసీపీ ఒక్కొక్కసారి, ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండు సార్లు విజయం సాధించారు. నియోజకవర్గం నుంచి నెగ్గిన శాసనసభ్యుల్లో కొప్పన మోహనరావు ఒక్కరే మంత్రిగా, కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు.

● (పిఠాపురం)

సర్వమతాల మేళవింపు..

స్వయంభూ కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వాములు, ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన రాజరాజేశ్వరీ దేవి, అష్టాదశ శక్తి పీఠాల్లో దశమశక్తి పీఠానికి అధిష్టాన దేవతయిన పురుహూతికా అమ్మవారు కొలువై ఉన్న పాదగయ క్షేత్రం, దేశంలోని పంచమాధవ క్షేత్రాల్లో ఒక్కటిగా విరాజిల్లుతున్న కుంతీమాధవస్వామి దేవస్థానం, శ్రీపాదశ్రీవల్లభుని జన్మక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం ఇక్కడే కొలువై ఉన్నాయి. శతాబ్దం పైగా చరిత్ర కలిగిన ఆంధ్రా బాప్టిస్టు సెంటినరీ చర్చి, దేశంలోని ఎందరో ప్రముఖులకు జన్మనిచ్చిన క్రిస్టియన్ మెడికల్ సెంటర్ ఇక్కడ ఉన్నాయి. మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక బోధన చేసే విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం ఇక్కడే కొలువై ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన జాంధాని చీరలకు ప్రసిద్ధిగాంచిన ఉప్పాడ గ్రామం, ముస్లింలు అతి పవిత్రంగా భావించే కొత్తపల్లి మండలంలోని పొన్నాడలో గల బషీర్‌బీబీ దర్గా ఇదే నియోజకవర్గంలో ఉంది.

సెంటిమెంట్‌కు ప్రాధాన్యం

పిఠాపురం నియోజకవర్గ ఓటర్లు సెంటిమెంట్‌కు ప్రాధాన్యమిస్తారు. నియోజకవర్గం ఏర్పడిన వెంటనే సీపీఐ అభ్యర్థిని గెలిపించగా తదనంతరం జరిగిన రెండు ఎన్నికల్లో ప్రజాపార్టీని గెలిపించారు. 1999 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా సీటు బీజేపీకి కేటాయించింది. బీజేపీ అభ్యర్థిగా పెండెం దొరబాబు పోటీ చేయగా టిక్కెట్టు ఆశించి భంగపడ్డ సంగిశెట్టి వీరభద్రరావు ఇండిపెండెంట్‌గా నిలబడ్డారు. కాటికి పంపుతారో..అసెంబ్లీకి పంపుతారో మీ ఇష్టం..ఇవే నా చివరి ఎన్నికలు అంటూ చేసిన ప్రచారం సెంటిమెంట్‌గా మారి ఓట్ల వర్షం కురిపించింది. ఆ ఎన్నికల్లో సంగిశెట్టి విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో తిరిగి బీజేపీ అభ్యర్థిగా పెండెం దొరబాబు పోటీ చేశారు. కాంగ్రెస్ గాలిని ఎదురొడ్డి విజేతగా నిలిచారు. 2009లలో అనూహ్యంగా ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా తెరపైకి వచ్చిన వంగా గీతావిశ్వనాథ్ స్వల్ప మెజార్టీతో గట్టెక్కారు. అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ముద్రగడ పద్మనాభం మూడో స్థానంలో నిలవడం గమనార్హం. ఈ ఎన్నికల్లో స్వల్ప తేడాతో పరాజయం పాలయిన ఎస్వీఎస్ఎన్ వర్మకు 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు నిరాకరించింది. పార్టీ తనకు అన్యాయం చేసిందని ఆయన సాగించిన ప్రచారంతో ఓట్ల వర్షం కురిపించింది. రాష్ట్రంలోనే రికార్డుస్థాయి మెజార్టీతో ఈ ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. అప్పుడు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పోతుల విశ్వంకు డిపాజిట్లు లభించలేదు. 2019 ఎన్నికల్లో మాత్రం రాష్ట్రంలో వీచిన గాలికి అనుగుణంగానే వైసీపీకి పట్టం కట్టారు.

సంవత్సరం	విజేత	ప్రత్యర్థి
1952	ఆర్.వి.జగ్గారావు(సీపీఐ)	ఆర్.ఏ. రావు(కాంగ్రెస్)
1955	వాడ్రేవు గోపాలకృష్ణ(ప్రజాపార్టీ)	కె.బి.రాజు(కాంగ్రెస్)
1960	పేకేటి తమ్మిరాజు(ప్రజాపార్టీ)	టి.ఎస్.మూర్తి(కాంగ్రెస్)
1962	రావు బావన్నరావు(కాంగ్రెస్)	పేకేటి తమ్మిరాజు(ఇండిపెండెంట్)
1967	యాళ్ల సూర్యనారాయణమూర్తి(కాంగ్రెస్)	పేకేటి తమ్మిరాజు(ఇండి)
1972	యాళ్ల సూర్యనారాయణమూర్తి(కాంగ్రెస్)	కేవీకే రావు(సీపీఐ)
1978	కొప్పన మోహనరావు(కాంగ్రెస్)	పేకేటి తమ్మిరాజు(జనతా)
1983	వెన్నా నాగేశ్వరరావు(తెలుగుదేశం)	కొప్పన మోహనరావు(కాంగ్రెస్)
1985	వెన్నా నాగేశ్వరరావు(తెలుగుదేశం)	సంగిశెట్టి వీరభద్రరావు(కాంగ్రెస్)
1989	కొప్పన మోహనరావు(కాంగ్రెస్)	వెన్నా నాగేశ్వరరావు(తెలుగుదేశం)
1994	వెన్నా నాగేశ్వరరావు(తెలుగుదేశం)	సంగిశెట్టి వీరభద్రరావు(కాంగ్రెస్)
1999	సంగిశెట్టి వీరభద్రరావు(ఇండి)	పెండెం దొరబాబు(బీజేపీ)
2004	పెండెం దొరబాబు(బీజేపీ)	కొప్పన మోహనరావు(కాంగ్రెస్)
2009	వంగా గీతావిశ్వనాథ్(ప్రజారాజ్యం)	ఎస్వీఎస్ఎన్ వర్మ(తెలుగుదేశం)
2014	ఎస్వీఎస్ఎన్ వర్మ(ఇండిపెండెంట్)	పెండెం దొరబాబు(వైసీపీ)
2019	పెండెం దొరబాబు(వైసీపీ)	ఎస్వీఎస్ఎన్ వర్మ (తెలుగుదేశం)



సముద్రపు కోత

సమస్యలు ఇవీ..

ఉప్పాడ సముద్ర తీర ప్రాంతం కోత నివారణకు శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంది. సముద్రపు కోత కారణంగా కొత్తపల్లి మండలంలోని తీర ప్రాంతంలో వందలాది గృహాలు ఇప్పటికే సముద్రగర్భంలో కలిసిపోయాయి. తీరప్రాంత రహదారి తరచూ కోతకు గురై రాకపోకలు నిలిచిపోతున్నాయి. కాకినాడ సెజ్ కోసం 15 సంవత్సరాల క్రితమే 10వేల ఎకరాలకు పైగా భూములు సేకరించినా ఇప్పటి వరకూ పరిశ్రమలు ఏర్పాటు దిశగా అడుగులు పడలేదు. నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ లేకపోవడం లోటుగా ఉంది. మరోవైపు తీర ప్రాంతంలో కాలుష్యాన్ని కలిగించే బల్క్‌డ్రగ్ పరిశ్రమలు ఏర్పాటు ప్రయత్నాలు మత్స్యకారుల్లో ఆందోళన నింపుతున్నది. పిఠాపురంలో శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ఆర్ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరినా, వాటిని పునర్నిర్మించే ప్రయత్నాలు జరగలేదు. ఉప్పాడ రైల్వేగేటు వద్ద ఆర్వోబీ నిర్మించాలన్నది దీర్ఘకాల డిమాండ్‌గా ఉంది. మరోవైపు ఏలేరు, సుద్దగడ్డ వరద ముంపుతో నియోజకవర్గమంతా తీవ్రంగా నష్టపోతున్నది. ఏలేరు ఆధునికీకరణ పనులు ముందుకు సాగడం లేదు. ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణకు సంబంధించి రూ.147కోట్లును టీడీపీ హయాంలో మంజూరు చేసినా వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడంతో పనులు నిలిచిపోయాయి. అదే విధంగా 55శాతం పూర్తయిన ఏలేరు ఆధునికీకరణ మొదటి విడత పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు.



నామినేషన్ వేయడానికి ర్యాలీగా వెళుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చినరాజప్ప

జన కేతనం

ఆంధ్రజ్యోతి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

మంగళవారం 23 ఏప్రిల్ 2024



రామచంద్రపురంలో నామినేషన్ వేయడానికి వెళుతున్న వాసంశెట్టి సుభాష్



మండపేటలో వేగుళ్ల, హరీష్‌లకు హారతి ఇస్తున్న దృశ్యం



సర్పవరంలో నామినేషన్ వేస్తున్న కాకినాడరూరల్ వైసీపీ అభ్యర్థి కురసాల కన్నబాబు



రాజమహేంద్రవరంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మార్గాని భరత్ రామ్



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న కూటమి అభ్యర్థి బలరామకృష్ణ

అట్టహాసంగా నామినేషన్లు

● వేలాదిగా తరలివచ్చిన ఉమ్మడి కూటమి పార్టీ శ్రేణులు ● భారీ బైక్ ర్యాలీలతో నాయకుల ఊరేగింపు

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టంలో నాలుగో రోజైన సోమవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 64 నామినేషన్లు దాఖలయ్యాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు 22 మంది నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. కాకినాడ జిల్లాలోని కాకినాడ లోక్‌సభ స్థానానికి నలుగురు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 14 మంది నామినేషన్లు దాఖలు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం లోక్‌సభకు 4, అసెంబ్లీలకు 20 నామినేషన్లు దాఖలైనట్టు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత తెలిపారు.

చినరాజప్ప నామినేషన్

పెద్దాపురం, ఏప్రిల్ 22: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సోమవారం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. అచ్చంపేటలో ఆయన కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయలుదేరి పెద్దాపురం ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. తన అనుచరులతో కలిసి నామినేషన్ వేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. ఉదయం 11.59 నిమిషాలకు ఆయన ఆర్డీవో కార్యాలయంలో తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ముహూర్త సమయంలో ఆయన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అలాగే మరో సెట్టు నామినేషన్‌ను చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ దాఖలు చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), మాజీ మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబు రాజు, బండారు సాగర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జైభీమ్‌రావ్ భారత్ పార్టీ తరుపున బుంగా సత్యనారా యణ నామినేషన్‌ను దాఖలు చేశారు. మరో స్వతంత్ర అభ్యర్థిగా మోటుపల్లి శివకుమార్ నామినేషన్ దాఖలు చేశారు.

యనమల దివ్య నామినేషన్

తుని రూరల్, ఏప్రిల్ 22: తుని నుంచి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీలో ఉన్న శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు కుమార్తె యనమల దివ్య సోమవారం నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. తొలుత తేటగుంట శివాలయంలో పూజలు ఆచరించి అనంతరం తేటగుంట టీడీపీ కార్యాలయంలో ఆత్మీయులు, బంధువులు, పార్టీ శ్రేణులు మధ్య శుభ ముహూర్తాన నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం భారీ ర్యాలీగా తేటగుంట నుంచి తుని తహసీల్దార్ కార్యాలయానికి బయల్దేరారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిగా కూటమి ఉమ్మడి పార్టీల కార్యకర్తలు హాజరయ్యారు. తుని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించగా ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి రామలక్ష్మికి నామినేషన్ పత్రం అందజేశారు. దివ్య అభ్యర్థిత్వాన్ని కుసుమంచి శోభారాణి, సుర్ల లోవరాజు, చింతమనీడి నాగ సోమరాజులు ప్రతిపాదించారు.

ఎమ్మెల్యే కన్నబాబు నామినేషన్

సర్పవరంజంక్షన్, ఏప్రిల్ 22: కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సోమవారం ఆర్భాటంగా నామినేషన్ దాఖలు చేశారు. వైద్యనగర్‌లో నివాసం నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా సర్పవరం జంక్షన్ వద్ద నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్దకు చేరుకుని రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్‌కు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజబాబ్జి, స్టేట్ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్, పార్టీ నాయకులు బెజవాడ సత్యనారాయణ, పుల్ల చందూ, పుల్ల కోటేశ్వరరావు, రాందేవు సీతయ్యదొర, తర్లంపూడి నాని, పాలిక నరసింహమూర్తి పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి సుభాష్ నామినేషన్

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఏప్రిల్ 22: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సోమవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధాసాగర్‌కు ఒక సెట్ నామినేషన్ అందజేశారు. సుభాష్ భార్య లక్ష్మీసునీత కూడా టీడీపీ అభ్యర్థిగా ఒకసెట్ నామినేషన్ దాఖలు చేశారు. సుభాష్ వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్ఆర్‌కే గోపాల్‌బాబు ఉన్నారు. తొలుత ద్రాక్షారామ భీమేశ్వ రాలయంలో పూజలు నిర్వహించారు.

కూటమి అభ్యర్థి బత్తుల నామినేషన్

రాజానగరం, ఏప్రిల్ 22: రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు నామినేషన్ పత్రాలను రాజానగరంలో ఆర్వో ఎ.చైత్రవర్షిణికి అందజేశారు. అలాగే ఆయన సతీమణి బత్తుల వెంకటలక్ష్మి మరో సెట్టు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

వేగుళ్ల నామినేషన్ దాఖలు

మండపేట, ఏప్రిల్ 22: మండపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు సోమవారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీ.వీ.వీ ఎల్లారావుకు అందజేశారు. వేగుళ్ల అల్లుడు వి.సాయికు మార్‌బాబు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వేగుళ్ల నామినేషన్ కార్యక్రమానికి కూటమి శ్రేణులు భారీగా తరలివ చ్చారు. ఏడిద రోడ్డులో ఉన్న కళ్యాణ రైస్‌మిల్లు నుంచి పార్టీ శ్రేణులు, అభి మానులు, నాయకులతో భారీ బైక్ ర్యాలీతో వేగుళ్ల బయలుదేరారు. ఎమ్మెల్యే వేగుళ్ల వెంట టీడీపీ, జనసేన, బీజేపీ, నాయకులు వేగుళ్ల లీలాకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ వీ.వీ.వీ చౌదరి, కోనా సత్యనారాయణ, కోటిపల్లి సాయిరాం, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు వున్నారు.



తునిలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న యనమల దివ్య

రాజమహేంద్రవరంలో నాలుగు నామినేషన్లు దాఖలు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 22: రాజమహేంద్రవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ ఆదిరెడ్డి శ్రీనివాస్ తరపున రెండో సెట్ నామినేషన్‌ను ఆయన తల్లి ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దాఖలు చేశారు. వైసీపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా గూడూరి శ్రీనివాసు, ఎమ్మెల్యే అభ్యర్థిగా మార్గాని భరత్‌రామ్, ఆయన తండ్రి మార్గాని నాగేశ్వరరావు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోడా వెంకట్ ఒక సెట్ నామినేషన్, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నుంచి ఎంపీ అభ్యర్థిగా మేడా శ్రీనివాసు నామినేషన్ పత్రాలను ఆర్వో దినేష్‌కుమార్‌కు అందించారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగుతుందని ఆర్వో తెలిపారు.



రాజమహేంద్రవరంలో ఆర్వో దినేష్‌కుమార్‌కు నామినేషన్ అందజేస్తున్న చేస్తున్న ఆదిరెడ్డి వీరరాఘవమ్మ



ఎన్నికల అధికారి మాధవీలతకు నామినేషన్ అందజేస్తున్న ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్

సత్యదేవుడి సన్నిధిలో పెళ్లిళ్ల సందడి

● సత్యదేవుడి సాక్షిగా ఒక్కటైన 200 జంటలు



వివాహబృందాలతో కోలాహలంగా మారిన ఆలయప్రాంగణం

అన్నవరం, ఏప్రిల్ 22: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధి ఆదివారం రాత్రి వివాహబృందాలతో కోలాహలంగా మారింది. ఈసీజన్‌లో బలమైన ముహూర్తం కావడంతో సత్యదేవుడి సాక్షిగా 200 జంటలు ఒక్కటయ్యాయి. ఉచిత కల్యాణ మండపాలు, విష్ణుసదన్‌హాల్స్, సీతారామ, పాత, కొత్త సెంటినరీ కాటేజీలవద్ద రామాలయ ప్రాంగణంలో పెండ్లిబృందాలు వివాహాలు జరిపించుకున్నారు. వివాహ బృందాలకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో రామచంద్రమోహన్ ఏర్పాట్లు చేశారు. సత్రంగదులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో స్వల్ప ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివారంరాత్రి సత్యదేవుడి సన్నిధిలో ఒక్కటైన జంటలతోపాటుగా రాష్ట్రం నలుమూలలా ఒక్కటైన నవదంపతులు సోమవారం ఉదయం సత్యదేవుడి వ్రతాలాచరించుకోవడంతో వ్రతమండపాలు కిక్కిరిశాయి. నూతన జంటలకు ఉచితంగా అంత్రాలయ ప్రదక్షణ దర్శనం కల్పించాలని ఈవో ఆదేశాలతో నవదంపతులు అంత్రాలయ ప్రదక్షణ చేసి మూలవరులను దర్శించుకున్నారు.

నేడు పిఠాపురంలో పవన్‌కల్యాణ్ నామినేషన్

పిఠాపురం, ఏప్రిల్ 22: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిఠాపురం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మంగళవారం ఉదయం చేబ్రోలులోని నివాసం నుంచి బయలుదేరి గొల్లప్రోలు పట్టణ పరిధిలోని జాతీయ రహదారి వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి ర్యాలీగా గొల్లప్రోలు ఈబీసీ కాలనీ, మండలపరిషత్, తహసీల్దారు కార్యాలయాలు, బస్టాండు మీదుగా పిఠాపురం పట్టణంలోని ప్రవేశించి పశువుల సంత, ఆర్టీసీ కాంప్లెక్సు, చర్చి సెంటర్, ఉప్పాడ సెంటర్, పాతబస్టాండు, అంబేద్కర్ సెంటర్, ప్రభుత్వాసుపత్రి సెంటర్ మీదుగా పాదగయ క్షేత్రం వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి పిఠాపురం మండలపరిషత్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారికి స్వయంగా నామినేషన్ పత్రాలు అందజేస్తారు.

వైభవంగా సత్యదేవుడి ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేస్తున్న దేవదాయ కమిషనర్, ఈవో, చైర్మన్

» నమూనాలయం వద్ద విగ్రహాలు కలశ ప్రతిష్ఠ
» విమాన గోపురం స్వర్ణమయానికి త్వరలో ఉత్తర్వులు

అన్నవరం, ఏప్రిల్ 22: అన్నవరం సత్యదేవుడి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. వేకువజాము నుంచి పండితులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. యాగశాలలో విశే షహోమాలు, మంత్రజపములు, కళాన్యాసము గావించి శయ్యాధివాసము నిర్వహించారు. అనంతరం ఉదయం 10.48కి దేవదాయ కమిషనర్ సత్యనారాయణ, దాత కుటుంబసభ్యులు, ప్రతిష్ఠ గావించారు. ఈవో రామచంద్రమోహన్, చైర్మన్ రోహిత్‌లచే పండితులు పూజలు నిర్వహించారు. ఐదురోజులపాటు విశేష పూజలు అందుకున్న స్వర్ణ, రజత, కాంస్య, రాగి ధ్వజాలను ప్రతిష్ఠించి భక్తుల గోవిందనామస్మరణల నడుమ సుమారు 65 అడుగుల పొడవుగల ధ్వజస్తంభం ఏర్పాటుచేశారు. భక్తులు ధ్వజస్తంభ అడుగుభాగంలో పంచలోహాలు, నవధాన్యాలను వేయగా దేవదాయ కమిషనర్ పూర్వపు ధ్వజస్తంభ తొలగింపు సమయంలో అడుగుభాగంలో లభించిన పంచలోహాలను నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ సమయంలో వేశారు. చతుర్వేదపండితులు మహదాశీర్వచనం గావించారు. దేవస్థానం పీఆర్వో కృష్ణారావు, తదితరులు పాల్గొనగా వైదిక కార్యక్రమాలను గొల్లపల్లి సుబ్రహ్మణ్య ఘనాపాఠి, చామర్తి కన్నబాబు, ప్రధానార్చకుడు కోట సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈసందర్భంగా దేవదాయ కమిషనర్ మాట్లాడుతూ సువర్ణ ధ్వజస్తంభ ఏర్పాటు తన చేతుల మీదుగా జరగడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నాని ప్రతిపాదన దశలో ఉన్న విమానగోపురం స్వర్ణమయంపై త్వరలో ఉత్తర్వులు వెలువడతాయని అంచనా వ్యయం తి.తి.దే. చేపడుతుందని అంచనా వ్యయం వచ్చిన వెంటనే ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. ఈవో రామచంద్రమోహన్ హయంలో నాడు నూతన ఆలయ శిఖర ప్రతిష్ఠ నేడుబంగారు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, త్వరలో విమానగోపురం స్వర్ణమయం కానుండడం ఆయనపై స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు.

జాతీయ రహదారివద్ద విగ్రహ ప్రతిష్ఠ

విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్లే జాతీయరహదారిపై సుమారు రూ.4కోట్లతో నిర్మించిన నమూనాలయం వద్ద విగ్రహప్రతిష్ఠా కార్యక్రమం వేడుకగా జరిగింది. రెండు ప్రతిష్ఠలు ఏకకాలంలో రావడంతో నమూనాలయంవద్ద రుత్విక్‌లు, విగ్రహాలను విరాళంగా అందించిన దాత చేతులమీదుగా కార్యక్రమం నిర్వహించారు. అనంత రం దేవదాయ కమిషనర్ సత్యనారాయణ, ఈవో, చైర్మన్‌లు టెంకాయి కొట్టి ప్రారంభించారు. ఈ ఆలయం వద్ద భక్తులు సేదతీరేందుకు, వాహనచోదకులకు అనువుగా ఉండే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

కనుల పండువగా వాడపల్లి వెంకన్న తెప్పోత్సవం

ఆత్రేయపురం, ఏప్రిల్ 22: కోనసీమ తిరుమల వాడపల్లిలో శ్రీదేవి, భూదేవి శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో ఐదో రోజైన సోమవారం మేల్కొలుపు, తీర్థపు బిందెతో అభిషేకం, నిత్యార్చన, హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ప్రధాన హోమాలు జరిపి స్వామివారికి గ్రామోత్సవం జరిపారు. దేవదాయ శాఖ కమిషనరు ఎస్.సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. కమిషనర్‌కు ఫెస్టివల్ ఆఫీసర్ ఎం.విజయరాజు పట్టువస్త్రాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. ఆలయం ఎదురుగా నిర్మించనున్న పుష్కరిణి, వకుళమాత అన్నదాన భవన పనులను కమిషనర్ పరిశీలించారు. రాత్రి గౌతమి గోదావరి నదిలో హంస వాహనంలో స్వామివారు ఆశీనులు కాగా వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిరుగొట్లు కొలిపే బాణసంచా కాల్పులు విద్యుత్ కాంతులు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య తెప్పోత్సవం కన్నుల పండువగా జరిగింది. కేరళ వాయిద్య కళాకారుల ప్రదర్శనలు అలరించాయి. దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనరు ఎం.విజయరాజు, వాడపల్లి దేవస్థానం ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్, కోనసీమ జిల్లా దేవదాయ శాఖాధికారి డి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



గౌతమి గోదావరి నదీలో స్వామివారి తెప్పోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పట్ట పగలే చోరీలు

● దొంగ అరెస్టు.. రూ.8,97,190 విలువైన బంగారం స్వాధీనం

కొవ్వూరు, ఏప్రిల్ 22: తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు బద్దలుగొట్టి బంగారం చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి అతని వద్ద నుంచి రూ.8,97,190 విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ వి.జగదీశ్వరరావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో దొంగతనాల కేసులు దర్యాప్తులో భాగంగా పాత నేరస్తులను విచారణ చేపట్టారు. సోమవారం సీఐ జగదీశ్వరరావుకు అందిన సమాచారం మేరకు కొవ్వూరు ఏటిగట్టు శివాలయం ఎదురుగా ఉన్న వీధిలో అద్దెకు ఉంటున్న గోపాలపురం మండలం భీమోలు గ్రామానికి చెందిన చుక్కపల్లి బాబి(ప్రవీణ్‌కుమార్)ను పోలీసులు అరెస్టు చేశారు. విచారించగా కొవ్వూరు, ఆరికిరేవుల, కుమారదేవం, పోలవరం ప్రాంతాల్లో పగటిపూట ఇంటిలో ఎవ్వరూలేని సమయంలో ఇంట్లో ప్రవేశించి బంగారు ఆభరణాలు దొంగిలించినట్టు చెప్పాడన్నారు. అతడి నుంచి 128.17 గ్రాముల చైన్లు, నల్లపూసల తాళ్లు, ఉంగరాలు, చెవిదిద్దులు, మ్యాటీలు బంగా రం స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐ కె.జగన్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో తిరుమల విజయభేరి



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న తిరుమలరావు

రాజమహేంద్రవరం రూరల్, ఏప్రిల్ 22 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడదల చేసిన పదో తరగతి ఫలితాలలో రాజమహేంద్రవరం తిరుమల ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. కె.రఘువీర్ 595 మార్కులు, కె.సుప్రియ 595 మార్కులు, ఏపీఆర్ సాయి శ్రీలత, బి.లలితారాణి, కె.సత్యభాస్కర్‌లు 594 మార్కులు, టి.ప్రీతి శరణ్య, ఎం.ఇబ్రహీంలు 593 మార్కులు, కె.అశ్రిత, ఎం.వీఎల్ వాత్సల్య, ఎం. గ్రీష్మశ్రీ, బి.యు.ప్రసాద్, పి.శ్రీతుల్య, జేవీఎస్ సత్య సాయిదత్త, వై.తేజశ్వీ, యస్.రంజిత్‌కుమార్‌లు 592 మార్కులు, వై.కృష్ణ చైతన్య, ఎల్.వైష్ణవి, సిహెచ్.లోక్‌ప్రకాష్, ఎస్‌వీఎస్ శ్రీధర్, డి.చిన్మయిలు 591 సాధించారని 590పైన 34 మంది, 580 పైన 223 మంది, 570పైన 451 మంది, 560 పైన 642 మంది, 550 పైన 779 మంది 500 పైన 1109 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సంస్థ డైరెక్టర్ నున్న సరోజినీ దేవి అకడమిక్ డైరెక్టర్లతో కలిసి అభినందించారు.

శ్రీ ప్రకాష్ విద్యార్థుల విజయకేతనం



తనుశ్రీను అభినందిస్తున్న విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్

తునిరూరల్, ఏప్రిల్ 22: పదో తరగతి పరీక్షల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు సంస్థ నిర్వాహకుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆడారి ధనుశ్రీ 600లకు 595, యల్లపు షణ్ముఖ ప్రియ 592, కుక్కయామిని జ్యోతిక 589మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచారని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. ప్రతి సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుతారని అదే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగించి నూటికి నూరుశాతం ఉత్తీర్ణత శాతం, మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విద్యాసంస్థల అధినేత సీహెచ్‌కేవీ నరసింహారావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రయోజనకరంగా ఎంవోయు

● నన్నయ వీసీ ఆచార్య పద్మరాజు

దివాన్‌చెరువు, ఏప్రిల్ 22 : విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రయోజనకరంగా ఉండేలా ప్రముఖ సంస్థలతో ఎంవోయును కుదుర్చుకున్నట్లు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. నన్నయ వర్సిటీ 18వ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయం ఆవిర్భావానికి కృషి చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత విద్యలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన సీటీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ఎం.శేషుమాధవ్ మాట్లాడుతూ యుజీసీ వికసిత భారత్ జాబితాలో నన్నయ వర్సిటీ ఉండటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య కెఎస్ రమేష్, ఆదిత్య సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, వివిధ అనుబంధ కళాశాలలకు చెందిన యాజమాన్య ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. తొలుత కానవరంలోని శ్రీరాపర్తి రామయోగా సంస్థ వారిచే యోగాసనాలను విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు వేశారు. సీఎస్ఐఆర్ జాతీయ ఫిజికల్ ల్యాబరేటరీ విశ్రాంత ప్రధాన శాస్త్రవేత్త జి.భగవాన్‌నారాయణ, రీసెర్చ్ మెథడాలజీ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న వీసీ పద్మరాజు

సమస్యలపై దృష్టి సారించండి

దేవదాయ శాఖ కమిషనర్‌కు భక్తుల మొర

ఆత్రేయపురం, ఏప్రిల్ 22: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ సోమవా రం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ ప్రజలు ఆయన్ను కలిసి భక్తుల సమస్యలపై వినతిపత్రం అంద జేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో దేవస్థానం విఫలమైందన్నారు. తాగునీరు అందట్లేదు. కొత్త పార్కింగ్‌లో మరుగుదొడ్లు, బాత్రూములు లేవు. తిరు వీధుల్లో ప్రదక్షిణ చేస్తున్నప్పుడు సరైన నీడలేక ఎండ వేడికి సొమ్మసిల్లి పడిపోతున్నారన్నారు. రాత్రి వచ్చే భక్తులు ఆరు బయట పడుకోవడంతో దోమలు వారిపై దాడి చేస్తున్నాయి. స్వామివారి కల్యాణోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో విఫలమయ్యారని వివరించారు. భక్తుల సమస్యలపై దృష్టిసారించి పరిష్కరిస్తామని గ్రామస్థులకు కమిషనర్ హామీ ఇచ్చారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

వాడపల్లిలో వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి గుంటూరుకు చెందిన జిన్నా వెంకటలక్ష్మీనారాయణ-లక్ష్మీతిరుపతమ్మ దంపతులు రూ.1,00,001 విరాళం సమర్పించారు. దాతలకు స్వామివారి చిత్రపటం అందజేశారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.1,32,822 లభించినట్టు ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.



కమిషనరు సత్యనారాయణకు సమస్యలు వివరిస్తున్న భక్తులు

ఇరు పక్షాలకు కౌన్సిలింగ్ ఇచ్చాం...

● డీఎస్పీ అంబికా ప్రసాద్

కడియం, ఏప్రిల్ 22: నంద్యాల జిల్లా గోడిగనూరు గ్రామానికి చెందిన గంగవరం స్నేహ, కడియం గ్రామానికి చెందిన బత్తిన వెంకటనందులు నరసారావుపేట కళాశాలలో వెటర్నరీ డిప్లమో చదువుకునే సమయంలో ప్రేమలో పడ్డారు. ఈనెల 13న విజయవాడ వెళ్లి కనకదుర్గ ఆలయంలో వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని నందు తల్లిదండ్రులు అంగీకరించారు. స్నేహ తన తల్లిదండ్రులకు కూడా తెలిపారు. ఆదివారం కడియంలోని ఓ ఫంక్షన్‌హాలులో స్నేహ, నందుల వివాహ వేడుకకు స్నేహ బంధువులు కడియం వచ్చారు. ఈ క్రమంలో ఫంక్షన్ హాలులో ఘర్షణ జరిగింది. కడియంలో వధువు అపహరణకు ప్రయత్నించింది. ఆమె తల్లి, అన్నలేనని డీఎస్పీ అంబికాప్రసాద్ సోమ వారం తెలిపారు. ప్రేమ వివాహం నచ్చకపోవడంతోనే ఆమె కుటుంబీకులే తమ వెంట తీసుకు వెళ్లేందుకు ప్రయ త్నించారన్నారు. కడియంలో ఆదివారంరాత్రి ఒక వివాహ వేడుకలో వధువును అపహరించేందుకు జరిగిన గొడవ సంచలనమైంది. దీంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఇంట్లో వారిని కాదని ప్రేమ వివాహం చేసుకుంటున్న పెళ్లి కుమార్తెను వరుడు తరుపు బంధువుల కంట్లో కారం కొట్టి అపహరించేందుకు ప్రయత్నించింది ఆమె తల్లి, అన్నలే అని తెలిసిందన్నారు. ఈ ఘటనా స్థలానికి కడియం పోలీసులు వెళ్లి ఇరుపక్షాలకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు డీఎస్పీ అంబికా ప్రసాద్ తెలిపారు.

అనపర్తిలో మరో రెండు నామినేషన్ల దాఖలు

అనపర్తి, ఏప్రిల్ 22 : అనపర్తి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సోమవారం మరో రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో ఎం.మాధురి మీడియాకు తెలిపారు. బీజేపీ తరఫున ములగపాటి శివరామకృష్ణంరాజు తరఫున ఆయన సతీమణి దుర్గాదేవిక నామినేషన్ పత్రాలు అందజేయగా అఖిల భారతీయ జన సంఘ్ పార్టీ తరఫున కొవ్వూరి శివానందరెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఆమె తెలిపారు. మరో మూడు రోజుల్లో నామినేషన్ల ప్రక్రియకు తెరపడనున్నట్లు ఆమె తెలిపారు.

ఏజెన్సీ సమాచారం

టెన్త్‌లో మెరుగైన ఫలితాలు



శృతి



సహస్ర

ఎటపాక, ఏప్రిల్ 22: గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది పది ఫలితాల్లో మండలంలో మెరుగైన ఫలితాలు వచ్చాయి. గతేడాది పదిలో 72 శాతంకు ఉత్తీర్ణత పడిపోగా, ఈ ఏడాది 95 శాతానికి ఉత్తీర్ణత పెరిగింది. సోమవారం విడుదలైన ఫలితాల్లో గొరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 100 శాతం, కేఎస్ పురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 94 శాతం, నల్లకుంట గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 89 శాతం, ఎటపాక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 97 శాతం, నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో 100 శాతం, సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 95 శాతం, నెల్లిపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో 93శాతం, గొల్లగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 91 శాతం, పినపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 95 శాతం, తోటపల్లి శ్రీ ఆదిత్య ప్రయివేట్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత ను సాధించారు. సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పెరుమాళ్ల శృతి 551 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన యన్నా సహస్ర 535 మార్కులతో ద్వితీయ స్థానంలోను, సీహెచ్ బాలచంద్రిక 530 మార్కులతో తృతీయ స్థానంలోనూ నిలిచింది.

95 శాతం ఉత్తీర్ణత

రంపచోడవరం, ఏప్రిల్ 22: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 764 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 720 మంది ఉత్తీర్ణత పొంది 44 మంది ఫెయిల్ అయ్యారు. మండల టాపర్‌గా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పి.దీపికనాగ సత్యశ్రీ 537 మార్కులు, సెకండ్ టాపర్‌గా సీతపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన పి.సాయిదీపిక 534 మార్కులు, థర్డ్ టాపర్‌గా ముసురుమిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన పి.రామదొర 534 మార్కులు సాధించారు.

98 శాతం ఉత్తీర్ణత

మారేడుమిల్లి, ఏప్రిల్ 22: 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతితో మండలంలోని విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఏపీటీడబ్ల్యుఆర్ (బాలురు) పాఠశాల విద్యార్థి తర్ర ఈశ్వర శ్రీసాయి 549 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. 308 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 301 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

విద్యార్థుల ప్రతిభ



ప్రియాంక

మోతుగూడెం, ఏప్రిల్ 22: వై.రామవరం మండలం బొడ్డగడ్డ పంచాయతీ డొంకరాయి జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని బొడ్డు స్నేహశ్రీ 533 మార్కులతో వై.రామవరం మండలానికి ప్రథమస్థానంలో నిలిచింది. స్నేహశ్రీకి డొంకరాయి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు బి. ప్రవీణ్ నాయక్, ఎంపీటీసీ కె.వెంకటరమణ, డొంకరాయి ఎస్ఐ శివకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.విజయ్‌కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగంపాడు విద్యార్థులు 10 మంది పాసయ్యారు. డొంకరాయి ఆశ్రమ గర్ల్స్ హైస్కూల్లో 26 మందికి 26 మంది పాసయ్యారు. డొంకరాయి జిల్లా పరిషత్ పాఠశాలలో 12 మందికి 12 మంది పాసయ్యారు. చింతూరు మండలం మోతుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గుబ్బల ప్రియాంక 522 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. సర్పంచ్ ఆకేటి సతీ, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, మోతుగూడెం ఎస్ఐ జి.గోపాలరావు అభినందించారు.

ప్రతిభ కనబరిచిన లోకేష్



దేవీపట్నం, ఏప్రిల్ 22: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో దేవీపట్నం మండలం ఇందుకూరుపేట హైస్కూల్ విద్యార్థి గొర్రిల లోకేష్ 571 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచాడు. మండలంలోని మునినిగుంట, కొత్తవీధి, దేవీపట్నం పాఠశాలలకు సంబంధించి 168 మంది పరీక్షలు రాయగా 165 మంది ఉత్తీర్ణత సాధించగా ముగ్గురు ఫెయిల్ అయినట్లు అధికారులు తెలిపారు. 12 మంది 500కు పైగా మార్కులు సాధించారన్నారు.

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



స్నేహశ్రీ

వై.రామవరం, ఏప్రిల్22: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గిరిజన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 553 మార్కులతో మండల ఎగువ ప్రాంతంలోని బొడ్డగండి పంచాయతీ మంగంపాడుకు చెందిన డొంకరాయి జడ్పీ స్కూల్ విద్యార్థి బొడ్డు స్నేహశ్రీ మండల టాపర్‌గా నిలిచింది. 527 మార్కులతో యార్లగడ్డ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ముర్లాగ సరోజిని, పనసలపాలెం ఆశ్రమ విద్యార్థి డీవీవీ కార్తీక్, మండల ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

మండల ఉత్తీర్ణత 96 శాతం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వై.రామవరం మండలంలో 96 శాతం ఉత్తీర్ణత లభించినట్లు ఎంఈవో తాతబ్బాయి దొర తెలిపారు. మండలంలో 219 మంది పరీక్షలు రాయగా 211 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.

91 శాతం ఉత్తీర్ణత

వరరామచంద్రాపురం, ఏప్రిల్ 22: వీఆర్ పురం మండలంలో పదో తరగతిలో 91 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. రాజుపేటకు చెందిన కడుపు పద్మావతి 540 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదే గ్రామానికి చెందిన జొన్నాడ సుమలత 538 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోను, సీతంపేట గ్రామానికి చెందిన ముత్యాల సుప్రియ 335 మార్కులు సాధించి మూడో స్థానంలోనూ నిలిచింది.

వైసీపీ అభ్యర్థిగా ధనలక్ష్మి నామినేషన్



రంపచోడవరం, ఏప్రిల్ 22: రంపచోడవరం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సోమవారం రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్‌కు నామినేషన్ పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తనూజరాణి పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిగా లోతా రామారావు నామినేషన్



రంపచోడవరం, ఏప్రిల్ 22: సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా లోతా రామారావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, మంతెన సీతారాం, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు, సీపీఎం అరకు ఎంపీ అభ్యర్థి పి.అప్పలనర్స, జిల్లా కార్యదర్శి బి.కిరణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నాలుగో రోజు 4 నామినేషన్లు

రంపచోడవరం, ఏప్రిల్ 22: రంపచోడవరం అసెంబ్లీ స్థానానికి సంబంధించి సోమవారం నాలుగు నామినేషన్ పత్రాలు అందాయని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. సీపీఎం తరఫున రాజవొమ్మంగి మండలం కేశవరం గ్రామానికి చెందిన లోతా రామారావు, వైసీపీ తరుపున అడ్డతీగల మండలం రాజానగరం గ్రామానికి చెందిన నాగులపల్లి ధనలక్ష్మి రెండు నామినేషన్లు, ఇండిపెండెంట్ తరఫున పాలడుగు లక్ష్మీప్రసన్న రెండో నామినేషన్‌ను దాఖలు చేశారన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎ.జ్యోతికృష్ణ, తహశీల్దారు నాగరాజు, టీడీలు ఎస్‌వీవీ సత్యనారాయణ, రాజు, శివ, రామకృష్ణ, చైతన్య, విశ్వనాద్, సరిత, బాలాజీ, శ్రీధర్, రవీంద్రబాబు, వీరభద్రరావు, సత్యనారాయణ, సీనియర్ సహాయకులు లక్ష్మణరావు, పాలుబాబు, అలెగ్జాండర్ పాల్గొన్నారు.

పన్నుల భారంతో నిరుపేదల నడ్డి విరిచిన ప్రభుత్వం

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రూరల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గోరంట్ల



ధవళేశ్వరంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల

ధవళేశ్వరం, ఏప్రిల్ 22: అభివృద్ధి లేక, ధరల పెరుగుదల, పన్నుల భారంతో వైసీపీ పాలన నిరుపేదల నడ్డి విరిచిందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రూరల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గోరంట్ల బుచ్చియ్య చౌదరి అన్నారు. సోమవారం ఉదయం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతోపాటు కుమార్తె శిరీష, అల్లుడు మురళీకృష్ణతో కలిసి స్థానిక వడ్డెరకాలనీ, సంజయ్‌నగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ ఐదేళ్లగా అభివృద్ధి అనే పదం ఎక్కడా కనిపించలేదని, పెరిగిన ధరలతోపాటు చెత్త పన్నువేసి ఇంటి పన్ను పెంచి పేదలపై భారం మోపిందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా ఉన్న తనకు అభివృద్ధి చేయడానికి నిధులు ఇవ్వలేదన్నారు. ఎక్కడ చూసినా టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన రోడ్లు, డ్రైన్లు, వాటర్‌ట్యాంకుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయే తప్ప వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. రాబోయేది టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పాలన అని నియోజకవర్గ సమస్యలను పరిష్కరించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో టీడీపీ నాయకులు మచ్చేటి ప్రసాద్, పండూరి అప్పారావు, ఆళ్ళ ఆనందరావు, నీలి కోటేశ్వరరావు, దొడ్డి బాబ్జి తదితరులతో పాటు టీడీపీ నాయకులు ఒంటెద్దు స్వామి, కరుటూరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బీర ప్రకాష్, వర్రే రమేష్ పాల్గొన్నారు.

టీడీపీలో భారీ చేరికలు

కడియం/రాజమహేంద్రవరంరూరల్, ఏప్రిల్ 14: కడియం మండలం పొట్టిలంకలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి సమక్షంలో సోమవారం మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాజకాపు ఆధ్వర్యంలో పలువురు టీడీపీ పార్టీలో చేరారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి వారికి పార్టీ కండువాలువేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి గోరంట్ల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గోరంట్లకు మహిళలు హారతులిచ్చారు. గ్రామంలో వివిధ వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ చేనేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా టీడీపీ ఆలోచేన చేస్తుందన్నారు. నేత కార్మికులు అధునాతన వస్త్రాలునేసే విధంగా వారికి శిక్షణ ఇవ్వడంతోపాటు నేసిన వస్త్రాలకు మంచి ధర వచ్చేలా ఆలోచన చేసి నేత కార్మికులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నేత కార్మికులకు 50ఏళ్లకే పెన్షన్ అందిస్తామన్నారు. ప్రతీఇంటికి త్రాగునీరు అందేవిధంగా కుళాయిలు ఏర్పాటు మంచినీటి పథకాన్ని అందిస్తామన్నారు. ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, రాష్ట్ర టీడీపీ రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, గట్టి సుబ్బారావు, కలిదిండి గోవిందు, పాటంశెట్టి రాంజీ, తుమ్మ నాగేంద్ర, కొత్తపల్లి శ్రీరామ్, మల్లు శివ, వాసా శ్రీను పాల్గొన్నారు.



పొట్టిలంకలో ప్రచారం నిర్వహిస్తున్న గోరంట్ల

స్వీట్స్ షాపులపై దాడులు

కడియం, మార్చి 7: కడియం మండలం దుళ్ళలో గురువారం నాలుగు స్వీటుషాపులపై విజిలెన్స్, ఫుడ్‌సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మికదాడులు నిర్వహించారు. దత్తసాయి స్వీట్‌స్టాల్ యజమాని యూ. బాలసుబ్రహ్మణ్యం ఫుడ్‌సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అనుమతులు లేకుండా స్వీట్స్ తయారుచేస్తున్నారంటూ నోటీసులు జారీ చేశారు. అలానే లూజ్ పామాయిల్, మైసూర్‌పాక్ నమూనాలను విశ్లేషణ కోసం సేకరించారు. స్టాంప్ లేని 10 కిలోల తూకపు యంత్రాన్ని ఉపయోగిస్తున్నారంటూ లీగల్ మెట్రాలజీ అధికారులు కేసు నమోదు చేశారు. వెంకటసాయి స్వీట్‌స్టాల్‌ను, లక్ష్మీ స్వీటుస్టాల్‌ను, సిరివైభవ స్వీట్‌లను తనిఖీ చేయగా స్వీట్‌స్టాల్ యజమానులు ఫుడ్‌సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అనుమతులు లేకుండా స్వీట్స్ తయారుచేస్తున్నారంటూ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పీకేఎస్ఎస్‌పీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వీటుస్టాల్స్ రెస్టారెంట్‌లు పరిసరాలు, కిచెన్‌లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లేకేంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పలువురు టీడీపీలో చేరిక

రంగంపేట, ఏప్రిల్, 22: రంగంపేట మండలం కోటపాడు గ్రామ శివారు రామేశంపేటలో వైసీపీ నాయకులు వైస్ ప్రెసిడెంట్ కోన వీరబాబు, మరో 50 కుటుంబాలు వారు సోమవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఆళ్ళ గోవింద్, వెలుగుబంటి సత్తిబాబు, పూసల శ్రీనివాస్, మాచిన వెంకన్నదొర, ఆచంట వెంకటేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కడియం, ఏప్రిల్ 22: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సోమవారం వెలువడ్డాయి. కడియం ఉన్నత పాఠశాల విద్యార్థి తాండ్ర హేమ 578 మార్కులతో మండలంలో ప్రథమస్థానం, జక్కుల భానుప్రకాష్ 565 మార్కులతో తృతీయస్థానంలో నిలిచారు. మురమండ హైస్కూల్ విద్యార్థి తాతపోలు శ్రీసాయి శ్రావ్య 566 మార్కులతో ద్వితీయస్థానంలో నిలిచారు. జడ్పీ హైస్కూళ్లలో కడియం 76శాతం, మురమండ 97శాతం, వీరవరం 89శాతం, దుళ్ళ 93శాతం, వేమగిరి 67శాతం, కడియపులంక 93శాతం, జేగురుపాడు 80శాతం, మాధవరాయుడుపాలెం 90శాతం, వేమగిరితోట 43శాతం ఫలితాలు సాధించినట్టు ఎంఈవో వై.నాగేశ్వరరావు తెలిపారు.

ధవళేశ్వరం: స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 201 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 161 మంది(80శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఎస్‌హెచ్‌ఎస్‌వీడీ సుబ్రహ్మణ్య ఈశ్వరి 572 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఉల్లి కీర్తి, ఎం.హేమకుమారి 569 మార్కులు సాధించారు.

సీతానగరం: రఘుదేవపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని పెందుర్తి అనూష 586 మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్టు ఎంఈవో స్వామినాయక్, హెచ్‌ఎం శ్యామలాదేవి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు 79.5శాతం, పాఠశాలలు 99.6 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

రంగంపేట: మండలంలో 70శాతం ఉత్తీర్ణత సాధించామని ఎంఈవో కె.శ్రీనివాసరావు తెలిపారు. వడిశలేరు హైస్కూల్ 88శాతం, రంగంపేట హైస్కూల్ విద్యార్థి బొంతు వాసు 564 మార్కులతో మండలంలో మొదటిస్థానంలో నిలిచాడు. విద్యార్థిని ఎంఈవోలు కె.శ్రీనివాసరావు, పి.మధుసూధనరావు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

రాజానగరం: మండలంలో 15 ప్రభుత్వ పాఠశాలల నుంచి 773 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 528 మంది(68.31 శాతం) ఉత్తీర్ణులైనట్టు ఎంఈవో రామన్నదొర తెలిపారు. సంపత్‌నగరం విద్యార్థి లోసెట్టి రేఖా రామచరణ్ 571, రాజానగరం విద్యార్థి మేడా సాత్విక్ 568, సంపత్‌నగరం విద్యార్థి వీరలీలా కైలాస్ 554 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారన్నారు. అలాగే 11 ప్రైవేట్ పాఠశాలల నుంచి 322 మందికి గాను 302 మంది ఉత్తీర్ణులైనట్టు చెప్పారు.

కోరుకొండ: మండలంలో గాడాల, శ్రీరంగపట్నం, గాదరాడ జడ్పీ హైస్కూల్స్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్టు ఎంఈవో టి.కుశలవ దొర తెలిపారు.

గోకవరం: భూపతిపాలెం గురుకుల పాఠశాలలో 75 మందికి 75 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉంగరాల గణేష్ 571, జి.మణికంఠ 568, ఐ.అనిల్ 558 మార్కులు సాధించారు. రంపయర్రంపాలెం హైస్కూల్‌కు చెందిన ఎ.ప్రణతీగౌరీలక్ష్మి 528, సూర్యహసిని 525, మద్దాల థామస్‌మనోహర్ 497 మార్కులు సాధించారు. విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయా స్కూల్స్ ఉపాధ్యాయులు అభినందించారు.

స్వతంత్ర అభ్యర్థినామినేషన్

రాజానగరం, ఏప్రిల్ 22: రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా కట్టా కృష్ణ సోమవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చైత్రవర్షినికి అందజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణచౌదరి, చంటిబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- గిడుగు నామినేషన్‌లో కాంగ్రెస్ నేతలు రఘువీరా, కనుమూరి



ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వెళ్తున్న గిడుగు రుద్రరాజు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 22: కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పూర్వవైభవం రాబోతుందని ఆ పార్టీ సీనియర్ నేతలు రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా గిడుగు రుద్రరాజు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పాతసోమాలమ్మ ఆలయం రోడ్డులోని పార్టీ పార్లమెంట్ కార్యాలయం నుంచి సిటీ అసెంబ్లీ అభ్యర్థి బోడా వెంకట్, రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధరరావు, రాజానగరం అభ్యర్థి ముండ్రు శ్రీనివాస్, అనపర్తి అభ్యర్థి వడయార్ శ్రీనివాస్, కొవ్వూరు అభ్యర్థి అరిగెల అరుణకుమారి, గోపాలపురం అభ్యర్థి మార్టిన్ లూథర్, నిడదవోలు అభ్యర్థి సుబ్బారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మధులతో కలిసి రుద్రరాజు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎస్‌వీ మార్కెట్ రోడ్డు, వీఎల్ పురం, హుక్కుంపేట, బొమ్మూరు మీదుగా జిల్లా ఎన్నికల కార్యాలయానికి చేరుకుంది. ర్యాలీలో కాంగ్రెస్ నేతలు రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు, ఎంఎం పల్లంరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, సినీ నటుడు రాజా ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. తన నామినేషన్ పత్రాలను రుద్రరాజు జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ కె.మాధవీలతకు అందజేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ రుద్రరాజు సామాన్య కార్యకర్త స్థాయి నుంచి సిడబ్ల్యుసీ స్థాయికి ఎదిగారన్నారు. అలాగే సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బోడా వెంకట్, రూరల్ అభ్యర్థిగా బాలేపల్లి మురళీధరావు కూడా తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

షరతులతో సంక్షేమానికి జగన్ సర్కార్ కోతలు

- కూటమి అధికారంలోకి వచ్చాక ఎటువంటి షరతులు లేకుండా సంక్షేమం
- పుష్కరాలకు కేంద్రం రూ.500 కోట్లు కేటాయింపు!
- ఇంటింట ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 22: షరతుల పేరు చెప్పి సంక్షేమానికి కోతలు విధించిన ఘనుడు జగన్ అని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం 47, 48 డివిజన్ల పరిధిలో సారంగధార మెట్ట, టీవీ రోడ్డు, సిద్ధార్థనగర్ తదితర ప్రాంతాల్లో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జీలు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ పర్యవేక్షణలో సోమవారం జరిగిన ఇంటింట ప్రచారం టీడీపీ నాయకులు అజ్జరపు రమేష్, కానేటి ప్రభుదాస్, కృపామణి ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల దగ్గరికి వెళ్లి ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో, రాజమహేంద్రవరం ప్రజలకు ఏం చేస్తామనేది తెలియజేస్తున్నామన్నారు. వారితో మాట్లాడుతుంటే ఇంకా తెలియని అంశాలు ప్రజలు చెబుతున్నారన్నారు. ప్రజలందరు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని వారిని ఆదుకోవడానికి ఎలాంటి షరతుల లేకుండా సంక్షేమం, అర్హులైన వారందరికీ పింఛన్లు, 3 గ్యాస్ సిలెండర్లు, చదువుకునే పిల్లలకు రూ.15 వేలు చొప్పున సహాయం, 18 ఏళ్లు దాటిన మహిళలకు ఆర్థికసాయం, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. అలాగే రాజమహేంద్రవరం ఎంపీగా పురందేశ్వరిని గెలిపించుకుంటే కేంద్రం నుంచి రూ.500 కోట్లు ప్రత్యేక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారన్నారు. ఈ నిధులతో నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. అవసరంలేని చోట్ల రోడ్డు వేసి ఎత్తు పెంచి ఇతర ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలుగా చేశారన్నారు. 25శాతం కమిషన్‌కు కక్కుర్తి పడి నగరంలో చాలా అవినీతి జరిగిందని దీనిని వదలిపెట్టబోమని తాము అధికారంలోకి వచ్చాక దీనిపై విచారణ జరిపిస్తామన్నారు. ఐదేళ్లలో ఎంపీ భరత్‌రామ్ పీకిందేమిలేదన్నారు. హేవ్‌లాక్ బ్రిడ్జిని అలానే వదిలేసాడని, గతంలో తమ ఎంపీ మురళీమోహన్ ఐదు ఫ్లైఓవర్లు తీసుకువస్తే వాటిని ఈ చేతకాని ఎంపీ తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. అనంతరం అనుశ్రీ మాట్లాడుతూ ప్రజలకు కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తుందని పింఛన్లు, అమ్మఒడి వంటి పథకాలను కట్ చేశారని చెప్పారు. బోగస్ పట్టాలను ప్రజలకు ఇచ్చి నమ్మించి మోసం చేశారన్నారు. ప్రజలెవ్వరు సుఖంగా లేరన్నారు. వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాత్రం రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసును, ఎంపీ అభ్యర్థిగా పురందేశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాసు



వృద్ధులకు టీడీపీ పథకాలను వివరిస్తున్న వాసు

ఆటో నడిపిన ఆదిరెడ్డి.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆటో కార్మికుల సమస్యలను తెలుసుకుంటూ ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆటో నడిపారు. అందులో జనసేన అనుశ్రీ సత్యనారాయణ, ప్రజలు, స్థానిక ఆటో డ్రైవర్‌తో కలిసి ఆటోను కొంత దూరం నడిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిచడంతో పాటు వారి సంక్షేమం చూస్తామన్నారు. అలాగే పెయింటింగ్ పనులు చేస్తున్న కార్మికులు, గ్యాస్ డెలివరీ బాయ్స్, చిరువ్యాపారులు, వృద్ధులు, స్థానిక మహిళలతోను వాసు మాట్లాడారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవియాదవ్, బేసరి చిన్ని, కవులూరి వెంకట్రావు, తెలుగు మహిళా పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, కార్యదర్శి మీసాల నాగమణి, కే శ్యామల, లలితా, ఈశ్వరీ, మోతా నాగలక్ష్మి, జనసేన నాయకులు అల్లాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో షిర్డీ సాయి హవా

రాజమహేంద్రవరంరూరల్, ఏప్రిల్ 22 : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీషిర్డిసాయి విద్యానికేతన్ రాజమహేంద్రవరం, కడియం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య తెలిపారు. తమ పాఠశాలలో లక్ష్యా ఓరియంటేషన్‌తో 10వ తరగతి చదివిన వంగపండు ఉదయరిషిత 600 మార్కులకుగాను 593 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, ఎస్.సాయి అక్షయ, బి.యశశ్విని 592 మార్కులు, ఎం.జాహ్నవి, ఎస్ దేవికృష్ణ సిరి 591 మార్కులు, ఏ.లోహిత్‌కుమార్ 590 మార్కులు సాధించినట్లు శ్రీవిద్య తెలిపారు. 6 గురు విద్యార్థులు 590 పైగా మార్కులు సాధించగా, 24 మంది 580 మార్కులుపైగా, 44 మంది 570 పైగా , 75 మంది 550పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. హాజరైన 164 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విజేతలైన విద్యార్థులను అందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని షిర్డీసాయి విద్యాసంస్థల చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, లక్ష్యా డీన్ అకాడమీ డీన్ కె.శ్రీనివాస్‌లు అభినందించారు.

చంద్రబాబు సభకు తెలుగు తమ్ముళ్లు

గోకవరం, ఏప్రిల్ 22: జగ్గంపేటలో సోమవారం నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభకు గోకవరం మండలం నుంచి అధిక సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, అభిమానులు తరలివెళ్లారు. మధ్యాహ్నం 12 గంటల నుంచే గోకవరం ప్రధాన రహదారి టీడీపీ నాయకులు, కార్యకర్తల వాహనాలతో నిండిపోయింది.

వైభవంగా శ్రీ పుష్పయాగం

కోరుకొండ, ఏప్రిల్ 22: శ్రీరామనవమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారంరాత్రి కోరుకొండ హరేరామ సమాజంలో సీతారాములకు శ్రీ పుష్పయాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకుముందు పుణ్యహవచనం, విఘ్నేశ్వర పూజ, అనంతరం శ్రీపుష్పయాగాన్నికన్నుల పండుగగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం సీతారాముల కల్యాణ మహోత్సవం 5రోజులు అనంతరం శ్రీ పుష్పయాగాన్ని నిర్వహించడం జరుగుతుందని హరేరామ సమాజ అధ్యక్షులు కపిలవాయి ఓం నమఃశివాయ ధర్మ తెలిపారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్‌డీఏ కూటమికి ఓటెయ్యండి

బిక్కవోలు, ఏప్రిల్ 19: అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్‌డీఏ కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం ఆయన బిక్కవోలులోని పంచాయతీ వీధి, చెరువుగట్టుపై ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిఇంటా మహిళలు మంగళ హారతులిచ్చి విజయం చేకూరాలని దీవించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్‌డీఏ మేనిఫెస్టోను వివరించారు. జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సైకిలు, కమలం గుర్తులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈయన వెంట దేశం నేతలు పల్లి వాసు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, బేరా శ్రీను, జంపా వెంకటరమణ, పాటి శ్రీను, రాయుడు రామచంద్రరావు, కొమ్మోజు శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

కొవ్వూరు/గోపాలపురం, ఏప్రిల్ 22: కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం మూడు నామినేషన్లు స్వీకరించినట్టు ఆర్‌వో, సబ్‌కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుతోపాటు ఆయన సతీమణి ముప్పిడి సుజాత రెండో సెట్ నామినేషన్లు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా చాగల్లు మండలం కుంకుడుమిల్లికి చెందిన సజయ్ ప్రవీణ్‌కుమార్ తాతపూడి, కొవ్వూరు మండలం తోగుమ్మికి చెందిన మొల్ల కమల ఉరఫ్ అరుగోలను కమల ఒక్కొక్క సెట్ నామినేషన్లు అందజేశారన్నారు. అలాగే గోపాలపురం నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా కత్తి శ్రీలక్ష్మి నామినేషన్ సమర్పించినట్టు ఆర్‌వో కేఎల్ శివజ్యోతి తెలిపారు.


పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ పోగొట్టుకున్న బ్యాగ్‌ని పోలీసులు కనిపెట్టి ఆమెకు అప్పగించారు. సీతానగరం మండలం కూనవరం సచివాలయంలో యూకే శారద ఏఎన్ఎంగా పని చేస్తున్నారు. విధుల్లో భాగంగా సీతానగరం పీహెచ్‌సీ నుంచి కూనవరం స్కూటీపై వెళ్తుండగా మార్గమధ్యలో హ్యాండ్ బ్యాగ్ ఎక్కడో పడిపోయింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఆ బ్యాగ్‌ని పోలీసులు గుర్తించారు. బ్యాగ్‌ని, దానిలోని రూ.15 వేలు విలువైన సెల్‌ఫోన్, రూ.30 వేలు విలువైన ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌ని సురక్షితంగా ఏఎస్ఐ సమర్పణరావు అందజేశారు.

టెన్త్ ఫలితాల్లో శ్రీ చైతన్య విజయభేరి



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారు. 600 మార్కులకుగాను ముగ్గురు 598 సాధించి స్టేట్ టాపర్లుగా, 597 మార్కులు సాధించి 9 మంది విద్యార్థులు స్టేట్ సెకండ్ టాపర్లుగా నిలిచారు. అలాగే 596పైగా 24, 595పైగా 55, 594పైగా 123, 590కిపైగా 524 మంది ఉత్తీర్ణత సాధించారు. సబ్జెక్టుల వారీగా వందకు వందశాతం మార్కులు 7394 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శ్రీ చైతన్య స్కూల్స్ కోస్తాంధ్ర ఏజీఎం ఎంవీ సురేశ్, రీజనల్ ఇన్చార్జులు వై.రామాంజనేయులు, వి.ఉదయ్ శంకర్, అకడమిక్ కోఆర్డినేటర్ వి.రామారావు తదితరులు అభినందనలు తెలిపారు. స్కూల్ ప్రోగ్రామ్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల కృషితోనే ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించామని అకడమిక్ డైరెక్టర్ సీమ పేర్కొన్నారు.





ఓటేయండి.. గెలిపించండి : ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జ్యోతుల నెహ్రూను పరిచయం చేస్తున్న చంద్రబాబు



రాజానగరం అభ్యర్థిగా బత్తుల నామినేషన్

రాజమండ్రి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న గిడుగు రుద్రరాజు

జోరుగా నామినేషన్లు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నామినేషన్ల పర్వం జోరందుకుంది. నాల్గవ రోజు సోమవారం మొత్తం 24 నామినేషన్లు దాఖలయ్యాయి. లోక్‌సభకు 4, అసెంబ్లీలకు 20 దాఖలయ్యాయి. ఈ నెల 18 నుంచి నామినేషన్ల ఘట్టం ప్రారంభం కాగా సోమవారం వరకూ లోక్‌సభకు 5 నామినేషన్లు, అసెంబ్లీ స్థానాలకు 48 దాఖలయ్యాయి. ఇప్పటి వరకూ జిల్లాలో 54 నామినేషన్లు దాఖలైనట్టు జిల్లా ఎన్నికల అధికారి డా. కె.మాధవీలత తెలిపారు.జిల్లాలో సోమవారం నామినేషన్లు జోరందుకున్నాయి. ముందు నామినేషన్లు దాఖలు చేసిన వారు మరో సెట్ కూడా దాఖలు చేయడం గమనార్హం.అభ్యర్థుల సతీమణులు నామినేషన్లు దాఖలు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మరో సెట్ నామినేషన్లు దాఖలుచేయగా, ఆయన సతీమణి గోరంట్ల ఝాన్సీలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. రాజానగరం నుంచి జనసేన కూటమి అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, స్వతంత్ర అభ్యర్థిగా కట్టా కృష్ణ నామినేషన్లు దాఖలు చేశారు.లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా పీసీసీ మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, వైసీపీ అభ్యర్థిగా డా.గూడూరి శ్రీనివాసరావు, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ అభ్యర్థిగా మేడా శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. అనపర్తి నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ములగపాటి శివరామకృష్ణంరాజు, ఆయన సతీమణి దుర్గాదేవిక నామినేషన్లు దాఖలు చేశారు. అఖిల భారతీయ జన సంఘం పార్టీ తరపున కావూరు శివనందరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. రాజమహేంద్రవరం అర్బన్ నుంచి టీడీపీ తరపున ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, వైసీపీ తరపున మార్గాని భరత్‌రామ్, మార్గాని నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బోడా లక్ష్మీ వెంకట ప్రసన్న నామినేషన్లు దాఖలు చేశారు. రాజమండ్రి రూరల్ నుంచి జై భారత్ పార్టీ అభ్యర్థిగా మన్నం రఘురాం, స్వతంత్ర అభ్యర్థిగా చింతలపల్లి పవన్‌కుమార్, కాంగ్రెస్ తరపున బి. మురళీధర్ నామినేషన్లు దాఖలు చేశారు. కొవ్వూరు ఎస్సీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ముప్పిడి వేంకటేశ్వరరావు, ముప్పిడి సుజాత, స్వతంత్ర అభ్యర్థులుగా తాతపూడి సుజయ్, ప్రవీణ్‌కుమార్, మొల్లా కమల అలియాస్ ఆరుగొలను కమల నామినేషన్లు దాఖలు చేశారు. నిడదవోలు నియోజకవర్గం నుంచి జనసేన తరపున కందుల లక్ష్మీ దుర్గేష్‌ప్రసాద్ మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. గోపాలపురం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కట్టా శ్రీలక్ష్మి నామినేషన్ వేశారు.ఇప్పటి వరకూ రాజమహేంద్రవరం పార్లమెంట్‌కు 5, అనపర్తికి 4, రాజానగరం 6, రాజమండ్రి సిటీ 7, రూరల్ 8, కొవ్వూరు 11, నిడదవోలు 8, గోపాలపురం 4 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 25వ తేదీ వరకూ నామినేషన్ల దాఖలు చేయడానికి గడువు ఉంది. ప్రధాన పార్టీల అభ్యర్థులంతా ఒకరు తప్ప అందరూ దాఖలు చేసినట్టే. అనపర్తి నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేయవలసి ఉంది.



గెలిచి..రండి : చంద్రబాబు నుంచి బి.ఫారాలు అందుకున్న నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ



మా గురించి ఆలోచించేది నీవే : చంద్రబాబు రూ.6 వేల పెన్షన్ హామీకి ఫ్లెక్సీతో దివ్యాంగుల కృతజ్ఞత



యువోత్సాహం : మా భవిష్యత్తు నీవే.. మా ఓటు నీకే బాబు..



మాకు ఈ జెండానే కావాలి : టీడీపీ జెండాతో యువత



అంతా ఓకేనా : సభ వద్ద ఏర్పాట్లపై చర్చిస్తున్న జ్యోతుల నవీన్



మేమంతా టీడీపీ వెంటే : జగ్గంపేట సభలో నినాదాలు చేస్తున్న తెలుగు మహిళలు



పేట..పోటెత్తింది : జగ్గంపేటలో ఎండలోనూ చంద్రబాబు సభకు కిక్కిరిసిన జనం

జనచంద్రం

జగ్గంపేట ప్రజాగళం సభకు పోటెత్తిన జనం

- మండుటెండలోనూ భారీగా జనం
- జనంలో మార్పు వచ్చిందన్న బాబు
- ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపు
- రాష్ట్రాన్ని కాపాడుకోవాలని హితవు
- జగ్గంపేటను అభివృద్ధి చేస్తానని హామీ

కాకినాడ (ఆంధ్రజ్యోతి)/ జగ్గంపేట/ జగ్గంపేట రూరల్, ఏప్రిల్ 22 : జగ్గంపేట.. జనసంద్రమైంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనకు జనం పోటెత్తారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా తరలివచ్చారు. ప్రజాగళం బహిరంగసభకు వచ్చిన చంద్రబాబుకు నీరాజనం పలికారు. భారీఎత్తున హాజరైన ప్రజలను చూసి చంద్రబాబు సైతం ఉబ్బితబ్బిబ్బయ్యారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు సోమవారం కాకినాడ జిల్లా జగ్గంపేటలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. జగ్గంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, పారిశ్రామికంగా ముందుకు తీసుకెళతామని హామీ ఇచ్చారు. పీపీపీ విధానంలో ప్రభుత్వాసుపత్రుల్లో మరింత మెరుగైన సేవలందిస్తామని చెప్పారు. జగ్గంపేటలో ఓ యువతి తనకు కానుకగా ఇచ్చిన పెన్నును సభలో చంద్రబాబు చూపించారు. సీఎం అయిన వెంటనే ఆ పెన్నుతో డీఎస్సీపై తొలి సంతకం చేయాలని కోరిందని, కచ్చితంగా డీఎస్సీపైనే తొలి సంతకం అని ప్రకటించారు. సభా వేదిక ఎదురుగా ఉన్న ఓ ఐస్‌పార్లర్‌ను ప్రజలకు చూపించిన చంద్రబాబు అందులో కూడా ఐస్‌క్రీం కొంటే డిజిటల్ పేమెంట్లు ఉంటాయని, కానీ జగన్ జే బ్రాండ్ మద్యం కొనుగోలుకు మాత్రం ఇదేదీ లేదని మండిపడ్డారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూ, పార్లమెంట్ అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జ్యోతుల నెహ్రూ పోరాట యోధుడని చంద్రబాబు ఈ సందర్భంగా కొనియాడారు. ఆనాడు పుష్కర వంటి పథకాలను పోరాడి తెచ్చుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో రాక్షస పరిపాలన అంతం కావాలంటే జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించాలని, ఈరోజు మద్యం, మత్తుపదార్థాలు, గంజాయితో యువత బతుకులను నాశనం చేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న పనులు, చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎన్నికలు పార్టీ నేతలు, కార్యకర్తలకు పరీక్షా సమయమని అన్నారు. అందుకే కష్టపడి ప్రతి ఒక్కరు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం భయంకర నేరస్థుల చేతుల్లోకి వెళ్లిపోయిందని.. ఇదే కొనసాగితే భవిష్యత్తులో జగ్గంపేటలో తలలు నరికే, నరుక్కునే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. జగ్గంపేట టీడీపీ కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రానికే కాదు దేశానికే దశ, దిశ అయినటువంటి వ్యక్తి చంద్రబాబునాయుడన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి ప్రజోపకరమైన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఉన్నత విద్యా సౌకర్యాలు కల్పించాలని, వైద్యం ప్రతీ సామాన్యుడికి ఉచితంగా అందించాలని, సాగునీటి ప్రాజెక్టులన్నీ పునరుద్ధరించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని చంద్రబాబును కోరారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇక గోకవరం రూట్‌లోని కోడూరి రంగారావు స్థలంలో ప్రత్యేక హెలికాప్టర్‌లో దిగిన చంద్రబాబుకు దారిపొడవునా మహిళా శక్తి, యువగళం, దళితగళం, బీసీ గళం, దివ్యాంగులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం టీడీపీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు, జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్,బీజేపీ నేత దాట్ల కృష్ణవర్మ, ఇతర నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్‌రావు, పాండ్రంకి రాంబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, సత్తిసదాశివారెడ్డి, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, కందుల చిట్టిబాబు, పరిమి బాబు, నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంట ఆలస్యమైనా..

జగ్గంపేటలో జరిగిన ప్రజాగళం సభకు ఎండను సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు.మధ్యాహ్నం 2.30 గంటలకే జనం సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అయితే చంద్రబాబు మధ్యాహ్నం 3.45 గంటలకు హెలికాప్టర్‌లో జగ్గంపేట హెలిపాడ్‌కు చేరుకున్నారు.చంద్రబాబుకు జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. అక్కడి నుంచి 4 గంటలకు సభాస్థలానికి చేరుకున్నారు. చంద్రబాబును చూడగానే జనం ఉత్సాహంతో సీఎం సీఎం అని నినాదాలు చేశారు. పూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.



నీకు జగన్ దిష్టి పోవాలి : బాబుకు దిష్టితీస్తున్న మహిళలు



దారులన్నీ బంద్ : జగ్గంపేట ఫ్లైఓవర్ పక్కనా జనం


టీడీపీ కావాలి : ప్రజాగళం సభా ప్రాంగణంలో చిందేస్తున్న యువతరం



బాబు రావాలి : చంద్రబాబు ప్లకార్డులతో మహిళలు



73 పాఠశాలల్లో నూరేశారు!



- పది ఫలితాల్లో బాలికలదే పైచేయి
- 'తూర్పు'న 83శాతం పాస్
- బాలురు 80.. బాలికలు 85శాతం
- గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత
- 73 పాఠశాలల్లో అందరూ పాస్
- 30 వరకూ రీకౌంటింగ్ దరఖాస్తు
- మే 24 నుంచి సప్లిమెంటరీ
- ప్రభుత్వ బడుల్లో తగ్గిన ఉత్తీర్ణత

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో తూర్పుగోదావరి 21వ స్థానంలో నిలిచింది. గతేడాది 70.32 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఈసారి 83.20 శాతం పాసయ్యారు. గత నెల 18 నుంచి 30వ తేదీ వరకూ జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను సోమవారం విడుదల చేశారు. జిల్లాలో 23,367 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా బాలురు 9648 మంది 80.82 శాతం, బాలికలు 9793 మంది 85.68 శాతం కలిపి మొత్తం 19,441 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఫస్ట్‌క్లాస్‌లో 14,684, సెకండ్ క్లాస్‌లో 3101, థర్డ్ క్లాస్‌లో 1656 మంది పాసయ్యారు. ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు 76.96 శాతం, బీసీ వెల్ఫేర్ 95.40 శాతం, ప్రభుత్వ 70.01 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 82.35 శాతం, మునిసిపల్ 73.95 శాతం, ప్రైవేటు 96.31 శాతం,ఏపీ రెసిడెన్షియల్ 100 శాతం, సోషల్ వెల్ఫేర్ 93.21 శాతం, జడ్పీలో 73.40 శాతం విద్యార్థులు పదో తరగతి పాసయ్యారు. జిల్లాలోని 73 పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. అన్నిటి కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా నమోదు కావడం గమనార్హం. ఇక రీ-కౌంటింగ్, రీ-వెరిఫి కేషన్లకు సంబంధించి ఇప్పటి వరకూ ఉన్న ప్రక్రియను తొలగించారని జిల్లా పాఠశాల విద్యాధికారి వాసుదేవరావు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ సిటిజన్ చలాన్ ద్వారా చేసిన చెల్లింపులను ఆమోదించరన్నారు. అభ్యర్థులు రీ-వెరిఫికేషన్, రీ-కౌంటింగ్‌కు ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకూ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రీ-కౌంటింగ్ ఒక సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కి ఒక సబ్జెక్టుకు రూ.వెయ్యి చెల్లించాలన్నారు. పోస్టు/ కొరియర్ ద్వారా వచ్చిన దరఖాస్తులు,డీడీలు /బ్యాంకు చెక్కులు చెల్లవని చెప్పారు.మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకూ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మే 11న లోక్ అదాలత్

జిల్లా 9వ అదనపు జడ్జి మాధురి

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మే 11న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులు పెద్ద సంఖ్యలో పరిష్కారం కావాలని జిల్లా 9వ అదనపు న్యాయమూర్తి ఎం.మాధురి స్పష్టం చేశారు. ఈ మేరకు రెవెన్యూ, పంచాయతీ అధికారులతో ఆమె సోమవారం సమావేశం నిర్వహించారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రకాశ్ బాబు, జీపీ సీహెచ్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వలంటీర్లు తొలగింపు

గోపాలపురం, ఏప్రిల్ 22: మండలంలోని ఎన్నికల నిబంధనలు ఉల్లంగించి పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు వలంటీర్లను విధుల నుంచి తొలగించినట్టు గోపాలపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి కేఎల్.శివజ్యోతి తెలిపారు. గోపాలపురం మండలంలోని కరిచర్లగూడెం గ్రామంలో క్లస్టర్ 3లో వలంటీర్‌గా పనిచేస్తున్న చేబత్తుల శ్రీను, 4వ క్లస్టర్‌లో వలంటీర్‌గా పనిచేస్తున్న వేపుల రమేష్ కరిచర్లగూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారంటూ ఫిర్యాదు అందిందన్నారు.దీనిపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపామన్నారు.నిబంధనలు ఉల్లంఘించినట్టు నిర్ధారణ కావడంతో విధుల నుంచి తప్పించామన్నారు.



రాజమహేంద్రవరం పార్లమెంట్ కూటమి అభ్యర్థి పురందేశ్వరికి స్వీట్ తినిపిస్తున్న భర్త వెంకటేశ్వరరావు

పురందేశ్వరి జన్మదినోత్సవం

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 22 : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుక సోమవారం రాజమహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే వేదపండితులు పురందేశ్వరికి ఆశీర్వచనాలు అందజేశారు.కుటుంబీకులు ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందించారు.

ఘనంగా నన్నయ వ్యవస్థాపక దినోత్సవం 8

పగలే చోరీలు చేస్తాడు..! - కొవ్వూరులో అరెస్టు - రూ.9 లక్షల విలువైన బంగారం స్వాధీనం 8

తూర్పుగోదావరి
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం
ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

రాష్ట్రాభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలి

టీడీపీ-జనసేన-బీజేపీ కొవ్వూరు అభ్యర్థి ముప్పిడి



మద్దూరులంకలో ప్రచారం నిర్వహిస్తున్న ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, ఏప్రిల్ 22: రాష్ట్రాభివృద్ధికి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించి చంద్రబాబుకు గిఫ్టుగా ఇవ్వాలని టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు మండలం మద్దూరులంక, సీతంపేట, వేములూరు గ్రామాల్లో సోమవారం ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్, మెగా డీఎస్సీ, పింఛను రూ.4 వేలకు పెంపు, వలంటీర్ల వేతనం రూ.10 వేలకు పెంపు వంటి పథకాలను ప్రచారం చేశారు. కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కొవ్వూరు మండలం దొమ్మేరులో ముప్పిడి వెంకటేశ్వరరావు సతీమణి సుజాత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్, మినీ మేనిఫెస్టో పథకాలను వివరించారు.

పురందేశ్వరి జన్మదిన వేడుకలు



పురందేశ్వరికి మొక్కను అందజేస్తున్న ద్విసభ్య కమిటీ సభ్యులు

కొవ్వూరు, ఏప్రిల్ 22: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, కూటమి రాజమహేంద్రవరం పార్లమెంటు అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజమహేంద్రవరం నుంచి నిడదవోలు మండలం ప్రచారానికి వెళ్తున్న పురందేశ్వరికి సోమవారం కొవ్వూరు మండలం సీతంపేట వద్ద వారు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నిడదవోలు అభ్యర్థి కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, మూడు పార్టీల నాయకులు ఉన్నారు. బీజేపీ నాయకుడు గంగ్రోతు పవన్ ఆధ్వర్యంలో పురందేశ్వరి కేక్ కట్ చేశారు. ఆమెకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

తాళ్లపూడి, ఏప్రిల్ 22: మండలం పెద్దేవం గ్రామంలోని షిర్డీసాయి ఆలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

టీడీపీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ సుభాన్

తాళ్లపూడి, ఏప్రిల్ 22: జగన్ ప్రభుత్వాన్ని గద్దే దింపే సమయం ఆసన్నమైందని టీడీపీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్ అన్నారు. ఎన్నికల సందర్భంగా మైనారిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్ని ప్రాంతాల్లో పర్యటించి తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా సోమవారం తాళ్లపూడిలోని అబూబకర్ మసీదుకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ముస్లింలకు మేలు చేసిన ప్రభుత్వం టీడీపీయేనని వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పూర్తిగా సంక్షేమాన్ని కోల్పోయామని, దోహన్, రంజాన్ తోఫా వంటి ఎన్నో పథకాలు ముస్లింలకు అందలేదని, తమకు మేలు చేసే కూటమి ప్రభుత్వ విజయానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ సెల్ విశాఖ నాయకుడు షేక్ నూర్‌బాషా, గుంటూరు కార్యదర్శి సాంబశివరావు, ఏలూరు జిల్లా మైనార్టీ సంఘాధ్యక్షుడు ఎస్‌కే ఇబ్రహీం, కలిశెట్టి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నరసమాంబకు ఘన సత్కారం



నరసమాంబను సత్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

తాళ్లపూడి, ఏప్రిల్ 22: మండలంలోని మలకపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కె.నరసమాంబ పదవీ విరమణ సందర్భంగా ఆమెను యూటీఎఫ్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బి.విజయబాబు, కె.కృష్ణవేణి, సుమ, ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో భారీ అన్నసమారాధన



ఆహార పదార్థాలు వడ్డిస్తున్న దృశ్యం

దేవరపల్లి, ఏప్రిల్ 22: దేవరపల్లిలో మెరకవీధి కోదండ రామాలయం వద్ద సోమవారం భారీ అన్నసమారాధన జరిగింది. శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ, రామభక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఉదయం సీతారాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పట్ట పగలే చోరీలు..

దొంగ అరెస్టు.. రూ.8,97,190 విలువైన బంగారం స్వాధీనం

కొవ్వూరు, ఏప్రిల్ 22: తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు బద్దలు కొట్టి బంగారం చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి అతని వద్ద నుంచి రూ.8,97,190 విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ వి.జగదీశ్వరరావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో దొంగతనాల కేసులు దర్యాప్తులో భాగంగా పాత నేరస్తులను విచారణ చేపట్టారు. సోమవారం సీఐ జగదీశ్వరరావుకు అందిన సమాచారం మేరకు కొవ్వూరు ఏటిగట్టు శివాలయం ఎదురుగా ఉన్న వీధిలో అద్దెకు ఉంటున్న గోపాలపురం మండలం భీమోలు గ్రామానికి చెందిన చుక్కపల్లి బాబి (ప్రవీణ్‌కుమార్)ను పోలీసులు అరెస్టుచేశారు. విచారించగా కొవ్వూరు, ఆరికిరేవుల, కుమారదేవం, పోలవరం ప్రాంతాల్లో పగటి పూట ఇంటిలో ఎవ్వరూలేని సమయంలో ఇంట్లో ప్రవేశించి బంగారు ఆభరణాలు దొంగిలించినట్టు చెప్పాడన్నారు. అతడి నుంచి 128.17 గ్రాముల చైన్లు, నల్లపూసల తాళు, ఉంగరాలు, చెవిదిద్దులు, మ్యాటీలు బంగారం స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ కె.జగన్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారన్నారు.

నేడు గోదావరికి మహా నీరాజనం

కొవ్వూరు, ఏప్రిల్ 22: చైత్ర పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రదోషకాలంలో అఖండ గోదావరిమాతకు మహా నీరాజనం అందజేస్తున్నట్టు కొవ్వూరు గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు తెలిపారు. స్థానిక గోష్పాదక్షేత్రంలోని ప్రదాన స్నానఘట్టంలో గోదావరిమాత ఆలయంలో సాయంత్రం అష్టోత్తర శత కుంకుమార్చనలు జరుగుతాయని, అనంతరం గోదావరిమాతకు మహా నీరాజనం, దీపోత్సవం సమర్పించనున్నట్టు చెప్పారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

గోపాలపురంలో 81 శాతం ఉత్తీర్ణత

- పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ
- ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు



మిరియాల వెంకట్, శ్రీసత్య ఐశ్వర్య, నిధి ప్రియ, బొల్లా స్నేహ

గోపాలపురం, ఏప్రిల్ 22: ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని ఎంఈవో శ్రీనివాసరావు అన్నారు. పదో తరగతి పరీక్షలు సోమవారం వెలువడ్డాయి. మండలంలోని 10వ తరగతి ఫలితాల్లో 81.2శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. కొవ్వూరుపాడు జడ్పీ హైస్కూల్‌కు చెందిన జీవీ వాసులక్ష్మి 568 మార్కులు సాధించగా, రాజంపాలెం హైస్కూల్ విద్యార్థి ఎస్.ఈశ్వర్‌సాయి 567 మార్కులు సాధించారన్నారు. అలాగే బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఆర్.గీతాశ్రీ 551 మార్కులు సాధించినట్టు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యూటీఎఫ్ నాయకులు, ఎంఈవో అభినందించారు.

ఉండ్రాజవరంలో 78 శాతం ఉత్తీర్ణత

ఉండ్రాజవరం, ఏప్రిల్ 22: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో 78శాతం సాధించినట్టు ఎమ్‌ఈవోలు సక్సేనరాజు, శారదజోత్స్న తెలిపారు. ఎనిమిది పాఠశాలల నుంచి 495 మంది పరీక్షలు రాయగా 387మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. సూర్యారావుపాలెం జడ్పీ హైస్కూల్లో 77శాతం, ఉండ్రాజవరం 89శాతం, సత్యవాడ 70శాతం, తాడిపర్రు 92శాతం, మోర్త 90శాతం, వడ్లూరు 61శాతం, వేలివెన్ను 30శాతం, చివటం 19శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు.

తాళ్లపూడిలో 76 శాతం ఉత్తీర్ణత

తాళ్లపూడి, ఏప్రిల్ 22: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులు 76శాతం ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో బాలామణి తెలిపారు. అన్నదేవరపేట హైస్కూల్ విద్యార్థిని కొనకళ్ల స్వాతిశ్రీసత్య ఐశ్వర్యకు 576 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు.

దేవరపల్లిలో 74.3 శాతం ఉత్తీర్ణత

దేవరపల్లి, ఏప్రిల్ 22: మండలంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి పదో తరగతి విద్యార్థులు 582మంది పరీక్షలకు హాజరుకాగా 432మంది(74.3శాతం) ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవోలు తిరుమలదాసు, కేఆర్ఎవీవీ అప్పారావు తెలిపారు. దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మిరియాల వెంకట్ 575మార్కులతో మండలంలోనే మొదటి ర్యాంకు పొందాడని చెప్పారు. కాగా ప్రైవేటు పాఠశాలల నుంచి 911మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 757మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎంఈవోలు అభినందించారు.

కొవ్వూరులో 71 శాతం ఉత్తీర్ణత

కొవ్వూరు, ఏప్రిల్ 22: కొవ్వూరు పట్టణ, మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలో 828 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 588 మంది(71 శాతం) ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో జె.కెంపురత్నం తెలిపారు. కొవ్వూరు ప్రభుత్వ హైస్కూల్లో 80 మందికి 42 మంది, ఐ.పంగిడి జడ్పీ హైస్కూల్లో 124 మందికి 68 మంది, కుమారదేవం జడ్పీ హైస్కూల్లో 35 మందికి 18 మంది, వాడపల్లి జడ్పీ హైస్కూల్లో 97 మందికి 67 మంది, మద్దూరు జడ్పీ హైస్కూల్లో 94 మందికి 64 మంది, కొవ్వూరు మున్సిపల్ హైస్కూల్లో 107 మందికి 94 మంది, ధర్మవరం జడ్పీ హైస్కూల్లో 21 మందికి 20 మంది, కొవ్వూరు జడ్పీ బాలికల హైస్కూల్లో 34 మందికి 21 మంది, సర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూల్లో (టీఎం) 21 మందికి 16 మంది, సంస్కృత పాఠశాలలో 54 మందికి 35 మంది, దొమ్మేరు జడ్పీ హైస్కూల్లో 31 మందికి 27 మంది, కుమారదేవం ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 86 మందికి 79 మంది, ఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 15 మందికి 15 మంది, పశివేదల జడ్పీ హైస్కూల్లో 29 మందికి 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో తెలిపారు.

చాగల్లులో 70 శాతం ఉత్తీర్ణత

చాగల్లు, ఏప్రిల్ 22: పదో తరగతి పరీక్షల్లో మండలంలో 70 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో వి.ఖాదర్‌బాబు తెలిపారు. 501 మంది పరీక్షలకు హాజరుకాగా 349 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఊనగట్ల జడ్పీ హైస్కూల్లో 71 మందికి 50 మంది ఉత్తీర్ణత సాధించగా నందిగం నిధి ప్రియ 575 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందన్నారు. చాగల్లు జడ్పీ హైస్కూల్లో 191 మందికి 131 మంది ఉత్తీర్ణులు కాగా 574 మార్కులతో బొల్లా స్నేహ ద్వితీయ స్థానం సాధించినట్టు చెప్పారు. మార్కొండపాడు జడ్పీ హైస్కూల్లో 44 మందికి 37 మంది, బ్రాహ్మణగూడెం జడ్పీ హైస్కూల్లో 70 మందికి 47 మంది, చిక్కాల జడ్పీ హైస్కూల్లో 88 మందికి 57 మంది, కలవలపల్లి జడ్పీ హైస్కూల్లో 25 మందికి 18 మంది, మల్లవరం జడ్పీ హైస్కూల్లో 12 మందికి 9 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో తెలిపారు.

నల్లజర్లలో 65.15 శాతం ఉత్తీర్ణత

నల్లజర్ల, ఏప్రిల్ 22: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులు 571 పరీక్షకు హాజరు కాగా 392మంది(65.15శాతం) ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. తూర్పుచోడవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎస్.శ్రావ్య 582 మార్కులు సాధించినట్టు చెప్పారు. కాగా ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 434మంది పరీక్షకు హాజరు కాగా 404మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో చెప్పారు. మండల కేంద్రమైన నల్లజర్లలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ జోషఫ్ శాంతప్ప తెలిపారు. పి.హర్షిత 591 మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

చంద్రబాబుతోనే మహిళాభ్యుదయం సాధ్యం

- టీడీపీ సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు



చాగల్లు: కలవలపల్లిలో టీడీపీలో చేరిన కార్యకర్తలతో అచ్చిబాబు

కొవ్వూరు, ఏప్రిల్ 22: చంద్రబాబు మహిళా పక్షపాతి అని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో మహిళాభ్యుదయం సాధ్యమని టీడీపీ సీనియర్ నాయకుడు, ఆంధ్రా షుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు) అన్నారు. సోమవారం కొవ్వూరు మండలం నందమూరు, పశివేదల గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలు ప్రచారం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా చేస్తున్న అరాచకపాలనను వివరించారు. అచ్చిబాబు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని మొదటి నుంచి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అయితే సూపర్‌సిక్స్ పథకాల ద్వారా మహిళలను మరింత ప్రోత్సహించనున్నారన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కంటిపూడి శ్రీను, కంటిపూడి గోపిచంద్, మద్దుకూరి వెంకటేశ్వరరావు, మారిన సూర్యనారాయణ, నందిగం సుధాకర్, ఉక్కుజూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొత్తవారి చేరికతో టీడీపీ మరింత పటిష్టం

చాగల్లు, ఏప్రిల్ 22: కొత్తవారు పార్టీలోకి చేరడం వల్ల నియోజకవర్గంలో టీడీపీ మరింత బలపడుతుందని పెండ్యాల అచ్చిబాబు అన్నారు. మండలంలోని కలవలపల్లికి చెందిన వైసీపీ నాయకులు కొండేపాటి రాధాకృష్ణ, కొండేపాటి శ్రీమన్నారాయణ, నల్లూరి వీరరాఘవులు, దొమ్మేటి చంద్రరావు, గూడపాటి శ్రీమన్నారాయణ టీడీపీలో చేరారు. వారికి అచ్చిబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ మాట్లాడుతూ విధ్వంసం కలిగిస్తున్న వైసీపీ పాలన అంతం కావడానికి అందరు కలిసి పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో మద్దిపట్ల శివరామకృష్ణ, ఆళ్ల హరిబాబు, నాదెళ్ళ శ్రీరామ్‌చౌదరి, కేతా సాహెబ్, గూడపాటి వెంకట్, కొండేపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే చాగల్లులోని పాటెమ్మపేట, డైలీ మార్కెట్ సెంటర్లోను కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

వచ్చేది కూటమి ప్రభుత్వమే : పురందేశ్వరి



నిడదవోలు మండలంలో మాట్లాడుతున్న దగ్గుబాటి పురందేశ్వరి

నిడదవోలు/ఉండ్రాజవరం, ఏప్రిల్ 22: అభివృద్ధి చేయని, అబద్ధాలు పలికిన ప్రభుత్వం ఈ ఐదేళ్లలో ప్రజలను నమ్మించి మోసగించిందని, రాబోయేది కూటమి ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్రాధ్యక్షురాలు, టీడీపీ-జనసేన-బీజేపీ ఎంపీ అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. సోమవారం నిడదవోలు మండలం విజ్జేశ్వరం, గోపవరం, సమిశ్రగూడెం, డి.ముప్పవరం, ఉండ్రాజవరం మండలం వేలివెన్ను, కాల్ధరి, చిలకపాడు, సత్యవాడ, పసలపూడి, సూర్యారావుపాలెం, వడ్లూరు, చివటం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్‌తో కలసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే కూటమి అభ్యర్థులను బలపర్చాలని, మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. కందుల దుర్గేష్ మాట్లాడుతూ బటన్ నొక్కుడు అనే మాటతో మభ్య పెట్టడాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి సుపరిపాలన అందించడానికి కూటమి ఏర్పడిందన్నారు. తనతో పాటు ప్రజా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వాటి పరిష్కారానికి కృషి చేయగల నాయకురాలు పురందేశ్వరికి ఓటు హక్కు ద్వారా అఖండ విజయం అందించాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. పురందేశ్వరి పుట్టినరోజు సందర్భంగా సమిశ్రగూడెం, పురుషోత్తపల్లితోపాటు ఉండ్రాజవరం మండలంలోని పలు గ్రామాల్లో కూటమి నాయకులు కేక్ కట్ చేశారు. గ్రామాల్లో అభిమానులు కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, భోగవల్లి ప్రసాద్, కోమట్లపల్లి వెంకటసుబ్బారావు, సింహాద్రి రామకృష్ణ, గన్నమని వెంకటసుబ్రహ్మణ్యం, బూరుగుపల్లి శ్రీనివాస్, జనసేన నాయకులు వీరమళ్ల బాలాజీ, కాకర్ల నాని, బీజేపీ నాయకులు బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు దాఖలు



రెండో సెట్ నామినేషన్ దాఖలు చేస్తున్న ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, ఏప్రిల్ 22: కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం మూడు నామినేషన్లు స్వీకరించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుతోపాటు ఆయన సతీమణి ముప్పిడి సుజాత రెండో సెట్ నామినేషన్లు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా చాగల్లు మండలం కుంకుడుమిల్లికి చెందిన సజయ్ ప్రవీణ్‌కుమార్ తాతపూడి, కొవ్వూరు మండలం తోగుమ్మికి చెందిన మొల్ల కమల ఉరఫ్ అరుగొలను కమలలు ఒక్కొక్క సెట్ నామినేషన్లు అందజేశారన్నారు.

గోపాలపురం: నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా కత్తి శ్రీలక్ష్మి నామినేషన్ సమర్పించినట్టు ఆర్వో కేఎల్ శివజ్యోతి తెలిపారు.

రాజమహేంద్రవరం నుంచి 8 నామినేషన్లు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 22: రాజమహేంద్రవరం అసెంబ్లీ నియోజవర్గానికి సంబంధించి టీడీపీ ఆదిరెడ్డి శ్రీనివాస్ తరపున రెండో సెట్ నామినేషన్‌ను ఆయన తల్లి ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దాఖలు చేశారు. వైసీపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా గూడూరి శ్రీనివాసు, ఎమ్మెల్యే అభ్యర్థిగా మార్గాని భరత్‌రామ్, ఆయన తండ్రి మార్గాని నాగేశ్వరరావు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోడా వెంకట్ ఒక సెట్ నామినేషన్, రూరల్ అభ్యర్థిగా బాలేపల్లి మురళీధరరావు, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నుంచి ఎంపీ అభ్యర్థిగా మేడా శ్రీనివాసు నామినేషన్ పత్రాలను ఆర్వో దినేష్‌కుమార్‌కు అందించారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగుతుందని ఆర్వో తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

గోపాలపురం, ఏప్రిల్ 22: దేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని నియోజకవర్గ అభ్యర్థి సోడదాసి మార్టిన్‌లూథర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెరుకుమిల్లి, వెంకటాయపాలెం, చిట్యాల గ్రామాల్లో సోమవారం పర్యటించారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సతీష్‌బాబు, మండలాధ్యక్షుడు మటపర్తి రామ్మోహనరావు, వెలగా రామకృష్ణ, రమేష్, కౌలూరి రత్నరాజు, పిట్టా రామారావు, కాకర్ల హరిబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- గిడుగు నామినేషన్‌లో కాంగ్రెస్ నేతలు రఘువీరా, కనుమూరి



ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వెళ్తున్న గిడుగు రుద్రరాజు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 22: కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పూర్వవైభవం రాబోతుందని ఆ పార్టీ సీనియర్ నేతలు రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా గిడుగు రుద్రరాజు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పాతసోమాలమ్మ ఆలయం రోడ్డులోని పార్టీ పార్లమెంట్ కార్యాలయం నుంచి సిటీ అసెంబ్లీ అభ్యర్థి బోడా వెంకట్, రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధరరావు, రాజానగరం అభ్యర్థి ముండ్రు శ్రీనివాస్, అనపర్తి అభ్యర్థి వడయార్ శ్రీనివాస్, కొవ్వూరు అభ్యర్థి అరిగెల అరుణకుమారి, గోపాలపురం అభ్యర్థి మార్టిన్ లూథర్, నిడదవోలు అభ్యర్థి సుబ్బారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మధులతో కలిసి రుద్రరాజు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎస్‌వీ మార్కెట్ రోడ్డు, వీఎల్ పురం, హుక్కుంపేట, బొమ్మూరు మీదుగా జిల్లా ఎన్నికల కార్యాలయానికి చేరుకుంది. ర్యాలీలో కాంగ్రెస్ నేతలు రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు, ఎంఎం పల్లంరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, సినీ నటుడు రాజా ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. తన నామినేషన్ పత్రాలను రుద్రరాజు జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ కె.మాధవీలతకు అందజేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ రుద్రరాజు సామాన్య కార్యకర్త స్థాయి నుంచి సిడబ్ల్యుసీ స్థాయికి ఎదిగారన్నారు. అలాగే సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బోడా వెంకట్, రూరల్ అభ్యర్థిగా బాలేపల్లి మురళీధరావు కూడా తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

షరతులతో సంక్షేమానికి జగన్ సర్కార్ కోతలు

- కూటమి అధికారంలోకి వచ్చాక షరతులు లేకుండా సంక్షేమం పథకాలు
- ఇంటింట ప్రచారంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 22: షరతుల పేరు చెప్పి సంక్షేమానికి కోతలు విధించిన ఘనుడు జగన్ అని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం 47, 48 డివిజన్ల పరిధిలో సారంగధార మెట్ట, టీవీ రోడ్డు, సిద్ధార్థనగర్ తదితర ప్రాంతాల్లో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జీలు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ పర్యవేక్షణలో సోమవారం జరిగిన ఇంటింట ప్రచారం టీడీపీ నాయకులు అజ్జరపు రమేష్, కానేటి ప్రభుదాస్, కృపామణి ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల దగ్గరికి వెళ్లి ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో, రాజమహేంద్రవరం ప్రజలకు ఏం చేస్తామనేది తెలియజేస్తున్నామన్నారు. వారితో మాట్లాడుతుంటే ఇంకా తెలియని అంశాలు ప్రజలు చెబుతున్నారన్నారు. ప్రజలందరు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని వారిని ఆదుకోవడానికి ఎలాంటి షరతుల లేకుండా సంక్షేమం, అర్హులైన వారందరికీ పింఛన్లు, 3 గ్యాస్ సిలెండర్లు, చదువుకునే పిల్లలకు రూ.15 వేలు చొప్పున సహాయం, 18 ఏళ్లు దాటిన మహిళలకు ఆర్థిక సాయం, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. అలాగే రాజమహేంద్రవరం ఎంపీగా పురందేశ్వరిని గెలిపించుకుంటే కేంద్రం నుంచి రూ.500 కోట్లు ప్రత్యేక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారన్నారు. ఈ నిధులతో నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసును, ఎంపీ అభ్యర్థిగా పురందేశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రముఖ సంస్థలతో ఎంవోయూ ప్రయోజనకరం

- నన్నయ ఉపకులపతి ఆచార్య పద్మరాజు
- యూనివర్శిటీ 18వ వ్యవస్థాపక దినోత్సవం



జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్న వీసీ పద్మరాజు

దివాన్‌చెరువు, ఏప్రిల్ 22: విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రయోజనకరంగా ఉండేలా ప్రముఖ సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. నన్నయ వర్శిటీ 18వ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం నిర్వహించారు. దీనికి వీసీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నన్నయ యూనివర్శిటీ ఆవిర్భావానికి కృషి చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత విద్యలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన సీటీఆర్ఐ డైరెక్టర్ ఎం.శేషమాధవ్ మాట్లాడుతూ యూజీసీ వికసిత భారత్ జాబితాలో నన్నయ వర్శిటీ ఉండడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య కెఎస్ రమేష్, ఆదిత్య సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, వివిధ అనుబంధ కళాశాలలకు చెందిన యాజమాన్య ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. తొలుత కానవరంలోని శ్రీరాపర్తి రామ యోగా సంస్థతో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు యోగాసనాలను వేశారు. సీఎస్ఐఆర్ జాతీయ ఫిజికల్ ల్యాబరేటరీ విశ్రాంత ప్రధాన శాస్త్రవేత్త జి.భగవాన్‌నారాయణ, రీసెర్చ్ మెథడాలజీ అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



← విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్క్రీన్ 1	లవ్‌గురు
వై.స్క్రీన్2	ఫ్యామిలీ స్టార్
దేవిశ్రీ(గాయత్రి)	మంజుమ్మల్ బాయ్స్
అనన్య	డీజే టిల్లు-2
నిడదవోలు	
వీ మ్యాక్స్	డీజే టిల్లు-2
రాధాకృష్ణ	ఫ్యామిలీ స్టార్
శ్రీగణపతి	మంజుమ్మల్ బాయ్స్
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	ఫ్యామిలీ స్టార్
శ్రీరామ్ సినీ మ్యాక్స్	ఫ్యామిలీ స్టార్
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్క్రీన్1	భీమా
స్క్రీన్ 2	ప్రేమలు
శ్రీనివాస	గామి